# ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

ప్రపంచంలోని ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించామని గుర్తు చేశారు. గుజరాత్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సోమ్?నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేదికపై నుంచి 75 ఏళ్ల పునర్నిర్మాణానికి గుర్తుగా ప్రత్యేక పోస్టల్ స్టాంపుతో పాటు 75 రూపాయల స్మారక నాణేన్ని ప్రధాని విడుదల చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం ప్రధాని సద్భావన మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.



"సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి. సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నాం. 1951లో సోమనాథ్ దేవాలయ పునర్నిర్మాణం చేపట్టాం. భారత్ తన ప్రాచీన సంస్కృతిని, వారసత్వాన్ని కూడా పరిరక్షించుకుంటుంది. సోమనాథ్ పునర్నిర్మాణ పనుల ద్వారా దీన్ని ప్రపంచానికి చాటాం. భారత్ అంటే వేల ఏళ్ల ఆధ్యాత్మిక చైతన్యం కలిగిన దేశం. అసత్యంపై ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని మన పూర్వీకులు నిరూపించారు. 1998 మే 11న ఇదేరోజు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు చేపట్టాం. 1998లో అణు పరీక్షల ద్వారా భారత్ సత్తా చాటాం. అప్పటి అణుపరీక్షలు చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి. అణు పరీక్షల తర్వాత అనేక ఆంక్షలు విధించారు ఇబ్బంది పెట్టారు. మనం ఎవరి ఆంక్షలకు తలొగ్గలేదు ధైర్యంగా నిలబడ్డాం. 1998 మే 13న మరో రెండు అణు పరీక్షలు నిర్వహించాం. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించాం. భారత్ ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు తలొగ్గదని నిరూపించాం. చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం. శివుడికి, చంద్రుడికి అవినాభావ సంబంధం ఉంది. సోమనాథ్ దేవాలయ సంపదను గజనీ, ఖిల్జీ అనేకసార్లు దోచుకున్నారు. ఎన్ని సార్లు దాడులు చేసినా సోమనాథ్ దేవాలయం సగర్వంగా నిలబడింది. భారత్ ఆధ్యాత్మిక శక్తి గురించి విధ్వంసకారులకు తెలియదు. సోమ్‌నాథ్ ఆలయంలో నిర్వహిస్తున్న 'అమృత్ మహోత్సవం'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. సోమ్‌నాథ్ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'అభిషేకం', 'ధ్వజ పూజ'తో పాటు 'మహా పూజ'లో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా భారత వాయుసేనకు చెందిన 'సూర్యకిరణ్' టీమ్ నిర్వహించిన సాహసోపేతమైన విన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం సోమ్ నాథ్ ఆలయ పునర్నిర్మాణానికి నాంది పలికిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేక క్రతువులో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ కూడా పాల్గొన్నారు.

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన భారీ రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమనాథ్ వీధులు మోదీ నామస్మరణతో మారుమోగాయి. హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన ప్రధాని రోడ్‌షోకు జనం భారీగా తరలివచ్చారు. దారిపొడవునా జాతీయ జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ప్రధానికి ఘనస్వాగతం పలికారు. ఈ రోడ్‌షోలో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. బంగాల్‌కు చెందిన జానపద కళాకారులు తమ సంప్రదాయ నృత్యాలతో రోడ్‌షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 1951లో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పునర్నిర్మిత ఆలయాన్ని ప్రారంభించారు. ఆ చారిత్రక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

# జులై 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమలు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ పథకం జులై ఒకటి నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ వెలువరించింది. జులై ఒకటి నుంచి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వీబీజీ రామ్‌జీ పథకం అమలవుతుందని పేర్కొంది. ఉపాధిహామీ పథకం స్థానంలో కొత్త పథకం వచ్చినప్పటికీ కూలీలకు ఎలాంటి అంతరాయం లేకుండా పని దినాలు లభిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది. ఉపాధిహామీ కింద జారీచేసిన జాబ్ కార్డులు ఈ-కేవైసీ పూర్తయి ఉంటే కొత్త కార్డులు జారీచేసే వరకూ చెల్లుబాటు అవుతాయని తెలిపింది. ఒకవేళ ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నప్పటికీ కూలీలకు పని కల్పిస్తారని తేల్చిచెప్పింది. జాబ్ కార్డులు లేని వారికి గ్రామ పంచాయతీల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించింది. వీబీజీ రామ్‌జీ పథకం విధివిధానాలు, వేతన చెల్లింపులు, సమస్యల పరిష్కార వ్యవస్థకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. ఈ విషయంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సంప్రదించాల్సి ఉందని పేర్కొంది.



**'గ్రామీణాభివృద్ధి నిర్మాణంలో చారిత్రాత్మక మార్పు'**

మరోవైపు, వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా, భారత గ్రామీణాభివృద్ధి నిర్మాణంలో ఇది ఒక చారిత్రాత్మక మార్పు అని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. ఈ పథకం ద్వారా జీవనోపాధి భద్రత, గ్రామీణ ఆదాయాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని పేర్కొంది. ఇక, వేతన చెల్లింపుల్లోనూ స్పష్టమైన చర్యలకు ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. కార్మికుల బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలోనే వేతనాలు జమ చేస్తామని వెల్లడించింది. మస్టర్ రోల్ ముగిసిన 15 రోజుల్లోగా లేదా వారానికోసారి వేతనాలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఆలస్యం అయితే కార్మికులకు పరిహారం చెల్లించే నిబంధనలు కూడా ఉంటాయని పేర్కొంది.

**ఈ కొత్త చట్టంతో బెనిఫిట్స్ ఏంటి?**


ఇదిలా ఉండగా, వీబీజీ రామ్?జీ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ కల్పించనున్నట్లు కేంద్రం ఇదివరకే పేర్కొంది. ప్రస్తుతం ఎంఎన్ఆర్ఈజీఏ కింద అమల్లో ఉన్న 100 రోజుల ఉపాధి హామీతో పోలిస్తే ఇది 25 రోజులు ఎక్కువ. గ్రామీణ జీవనోపాధి భద్రత, ఆదాయ వృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ చట్టం తోడ్పడుతుందని కేంద్రం చెబుతోంది. మరోవైపు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ ఉపాధి కార్యక్రమాల కోసం రూ.95,692 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాల వాటా కలిపితే మొత్తం వ్యయం రూ.1.51 లక్షల కోట్లకు మించి ఉంటుందని అంచనా వేసింది. ఇది గ్రామీణ ఉపాధి రంగంలో ఇప్పటివరకు చేసిన అత్యధిక కేటాయింపులలో ఒకటని ప్రభుత్వం వెల్లడించింది.

**గ్రామీణ కార్మికుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నం : కాంగ్రెస్**

మరోవైపు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది కేవలం ప్రచారానికే పరిమితమైన చర్య అని ఆరోపించింది. గ్రామీణ కార్మికుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. కొత్త చట్టం గురించి ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. జులై 1 నుంచి అమలు చేయాలంటే ఇప్పటికి అన్ని నిబంధనలు సిద్ధంగా ఉండాల్సిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో అర్థవంతమైన చర్చలు జరపకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆరోపించారు. ఈ చట్టం ఇచ్చే ఏకైక గ్యారంటీ అధిక కేంద్రీకరణ మాత్రమేనని ఆయన? వ్యాఖ్యానించారు. గ్రామీణ భారత కుటుంబాల ఉపాధి హక్కు, వేతన హక్కులను కేంద్రం దెబ్బతీస్తోందని ఆయన మండిపడ్డారు.

# ఇక వారానికి 48 గంటలే పని

కార్మిక, ఉద్యోగ వర్గాలకు శుభవార్త. వారానికి 48 గంటల పని పరిమితి, తప్పనిసరిగా వారానికొక విశ్రాంతి దినం, ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపుపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లను జారీచేసింది. దీంతో గతంలో నాలుగు కార్మిక కోడ్‌లలో చేసిన ఈ ప్రతిపాదనలు అధికారిక హోదాను పొందాయి. దేశవ్యాప్తంగా కంపెనీలు వీటిని ఇక కచ్చితంగా పాటించాల్సిందే. వాస్తవానికి నాలుగు కార్మిక కోడ్‌లు 2025 నవంబరు 21 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే మే 8, 9 తేదీల్లో వాటికి సంబంధించిన తుది నిబంధనలు, నియమాలతో కేంద్ర ప్రభుత్వం దాదాపు 30 అధికారిక గెజిట్‌లను ప్రచురించింది. దీంతో ఈ కార్మిక సంస్కరణల ప్రక్రియ పూర్తయింది.



**కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు**

కేంద్ర సర్కారు తాజాగా ప్రచురించిన గెజిట్ నోటిఫికేషన్లలోని అత్యంత కీలకమైన అంశం కార్మికుల కనీస వేతనం. కేంద్రం తొలుత విడుదల చేసిన నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో కనీస వేతనాన్ని ఎలా లెక్కించాలి అనే దానిపై స్పష్టమైన ఫార్ములాను, ప్రమాణాలను పేర్కొంది. కానీ, తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నిబంధనలలో ఆ లెక్కింపు సూత్రాన్ని ప్రభుత్వం తొలగించింది. దీనికి బదులుగా, కనీస వేతన ప్రమాణాలను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక లేదా సాధారణ ఉత్తర్వు ద్వారా విడిగా ప్రకటిస్తుందని స్పష్టంచేసింది. కనీస జీవన ప్రమాణం, దుస్తులు, గృహవసతి వంటి వాటితో పాటు సముచితంగా భావించే ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం కొత్త వేతన నిబంధనలు చెబుతున్నాయి.

**ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం**

కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లలో 'వేతనాల కోడ్ 2019' అనేది అత్యంత ముఖ్యమైన మొదటి కోడ్. ఈ వేతనాల కోడ్‌లోని సెక్షన్ 9 అనేది కేంద్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో 'ఫ్లోర్ వేజ్' (కనీస ప్రాథమిక వేతనం)ను నిర్ణయించే చట్టపరమైన అధికారాన్ని ఇస్తుంది. దీని ప్రకారం, దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలకు వేర్వేరు కనీస వేతనాలను కేంద్ర సర్కారు నిర్ణయించొచ్చు. కనీస ప్రాథమిక వేతనం (ఫ్లోర్ వేజ్) నిర్దిష్ట తుది మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఖరారు చేయలేదు. ఒక సెంట్రల్ అడ్వైజరీ బోర్డు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే దీనిపై తుది నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది. కేంద్రం ఒకసారి ఫ్లోర్ వేజ్‌ను ప్రకటిస్తే, దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర కార్మికులకు అంతకంటే తక్కువ కనీస వేతనాన్ని నిర్ణయించడానికి వీలు ఉండదు. రాష్ట్రాలు తమ పరిధిలో కనీస వేతన చట్టాలను చేసేటప్పుడు కేంద్ర ఫ్లోర్ వేజ్‌ను ఒక ప్రాథమిక బెంచ్‌మార్క్‌గా కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

**కార్మిక సంఘాల వాదన ఇదీ**

2700 క్యాలరీల ఆహారం, దుస్తులు, ఇల్లు, పిల్లల చదువుల ప్రాతిపదికన కార్మికుల కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో ప్రతిపాదించారు. అయితే ఈ లెక్కింపు సూత్రాన్ని, గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నియమాల నుంచి తొలగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కనీస వేతనానికి కచ్చితమైన ఫార్ములా అనేది లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వాలు కార్మికుల వాస్తవ ఖర్చులను పట్టించుకోకుండా, ఏకపక్షంగా తక్కువ వేతనాన్ని నిర్ణయించే ముప్పు ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఒకే రకమైన శ్రమకు ఒకే విధమైన కనీస వేతనం ఉండాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భౌగోళిక ప్రాంతాల ఆధారంగా వేర్వేరు ఫ్లోర్ వేజ్‌లను నిర్ణయిస్తే, అది వెనుకబడిన రాష్ట్రాల కార్మికులను మరింత పేదరికంలోకి నెట్టడమే అవుతుందని వాదిస్తున్నాయి.

## ఎంకే స్టాలిన్‌తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత ఆయన వివిధ పార్టీల నేతలతోనూ మర్యాదపూర్వంగా కలిసి, వారితో మాట్లాడారు. తమిళనాడు 17వ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈ రోజు అంటే మే 11న ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ మొదటి రోజు సమావేశాలు ముగిసిన తర్వాత, సీఎం విజయ్?, మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ఇంటికి వెళ్లారు. ఆయనకు డీఎంకే శాసనసభ కమిటీ అధ్యక్షుడు ఉదయనిధి స్టాలిన్ స్వాగతం పలికారు. స్టాలిన్ పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విజయ్, స్టాలిన్‌కు శాలువా కప్పి సత్కరించారు. వారితో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత సీఎం విజయ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ భేటీపై స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు విజయ్, నన్ను కలిసి, నాకు గ్రీట్ చేశారు. నేను కూడా వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాను. సలహాలు ఇచ్చాను" అని పేర్కొన్నారు.

**అన్ని పార్టీల నేతలను కలుస్తున్న విజయ్!**

ఆ తర్వాత విజయ్, ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకోను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటులో తనకు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆ తరువాత వైకో మాట్లాడుతూ, "తమిళనాడులో రాజకీయ పరిస్థితి మారిందని నేటి సంఘటనలు స్పష్టంగా చూపిస్తున్నాయి. వివిధ పార్టీల నేతల ఇళ్లకు వెళ్లి, వారిని కలవడం ముఖ్యమంత్రి విజయ్ ఉదారతను, రాజకీయ పరిపక్వతను తెలియజేస్తోంది. ఇది తమిళనాట ఆరోగ్యకరమైన రాజకీయాలను అభివృద్ధి చేయాలనే ఆయన ఉద్దేశాన్ని తెలియజేస్తోంది. విజయ్ సంస్కారం నన్ను ఆశ్చర్యపరిచింది. ఆయన నన్ను కలిసినప్పుడు, నా ప్రసంగాలను అభిమానినని చెప్పాడు. అయితే నేను విజయ్‌కు ఎలాంటి సలహాలు ఇవ్వలేదు. కేవలం ఆయనను అభినందించాను. నిజానికి ఆయన బీజేపీని తమిళనాడు నుంచి తరిమివేశారు. విజయ్ అన్నా శైలిలో వ్యవహరిస్తున్నారు. 1967లో డీఎంకే గెలిచి అధికారంలోకి వచ్చినప్పుడు, అన్నా ప్రతిపక్ష నేతలందరినీ కలిశారు. ఇప్పుడు విజయ్ కూడా అదే శైలిలో వ్యవహరిస్తున్నారు" అని అన్నారు.

**సీమన్, అన్బుమణితో భేటీ**

తర్వాత చెన్నైలో నీలన్‌కరైలో ఉన్న నామ్ తమిళర్ కచ్చి (ఎన్‌టీపీ) ప్రధాన సమన్వయకర్త సీమన్ నివాసానికి విజయ్ వెళ్లారు. ఆయనను సాదరంగా ఆహ్వానించిన సీమన్ శాలువ కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీఎంకే నేత అన్బుమణి రామదాస్ ఇంటికి విజయ్ స్వయంగా వెళ్లి కలిశారు. అన్బుమణి భార్య, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఫొటో దిగారు. ఇక మంగళవారం ఆయన వీసీకే నేత తరుమావళవన్‌ను కూడా కలవనున్నట్లు తెలుస్తోంది.

**చరిత్ర సృష్టించిన విజయ్**

మే 4న విడుదలైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాలు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, వీసీకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పలు పార్టీల శాసన సభ్యుల మద్దతు ఇవ్వడంతో ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆర్లేకర్ ఆహ్వానించారు. దీనితో టీవీకే నేత విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం చెన్నైలోని నెహ్రూ ఇండిరో స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు 9 మంది మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసినవారిలో ఉన్నారు. కాగా, 17వ శాసనసభ తొలి సమావేశాలు ఈ రోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ముఖ్యమంత్రులు పళనిస్వామి, పన్నీర్ సెల్వం కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు. తమిళనాడు అసెంబ్లీలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 233గా ఉంది. ముఖ్యమంత్రి విజయ్ తిరుచ్చి ఈస్ట్ ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఒక స్థానం ఖాళీగా ఉంది. కాగా, మంగళవారం (మే 12) స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. మే 13న ముఖ్యమంత్రి విజయ్? శాసన సభలో తన ప్రభుత్వ మెజారిటీని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

## విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలి



పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి దేశ పౌరులకు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తులకు మద్దతుగా కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సమయంలో దేశ ప్రజలు, వ్యాపార సంస్థలు విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో దేశానికి మరింత విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించే దిశగా కృషి చేయాలని సూచించారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్?-2026లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'యుద్ధం ఇంకా కొనసాగుతోంది. ఆదివారం జరిగిన పరిణామాలను చూస్తే కూడా కాల్పుల విరమణ ఇప్పటికీ చాలా దూరంలో ఉందని మనందరికీ అర్థమవుతోంది. మన ప్రధానంత్రి మనందరినీ కోరినట్లుగా పౌరులుగా మనం విదేశీ మారకద్రవ్యం అవసరమయ్యే అన్ని విషయాలపై మన ఖర్చును తగ్గించుకోవచ్చు. పౌరులుగా మన జీవితాల్లో విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించేందుకు ఏం చేయగలమో గుర్తించాలి. విదేశీ మారకాన్ని ఆదా చేయడం చాలా ముఖ్యం' అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**'ఆదాతో పాటు సంపాదన కూడా ముఖ్యమే'**

కేవలం ఆదా చేస్తే సరిపోదని, ఎగుమతులు, సేవలు, వ్యాపారాల ద్వారా మరింతగా సంపాదించాల్సిన అవసరం ఉందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రెండు పనులు సమాంతరంగా జరగాలని తెలిపారు. ఒకవైపు ఖర్చును తగ్గించి, మరోవైపు దేశానికి మరింత విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకురావాలని చెప్పారు. ప్రధాని మోదీ చేసిన పిలుపును పునరుద్ఘాటిస్తూ, వ్యాపార వర్గాలు, పౌరులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అశ్వినీ వైష్ణవ్ కోరారు. మీ సంస్థల్లో, వ్యాపారాల్లో, మీ సామర్థ్యానికి తగ్గట్టుగా దేశానికి ఉపయోగపడే విధంగా సాధ్యమైనంత చేయండి అని పిలుపునిచ్చారు.

**రాహుల్‌పై బీజేపీ ఘాటు వ్యాఖ్యలు**

ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ విజ్ఞప్తిపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు బీజేపీ ఘాటుగా ప్రతిస్పందించింది. కాంగ్రెస్ రాజకీయాలు దేశ నిర్మాణం కోసం కాకుండా కేవలం అధికార రాజకీయాలకే పరిమితమయ్యాయని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయా ఆరోపించారు. ప్రజలను మోదీ త్యాగాలు చేయమని అడగలేదని, దేశ ప్రయోజనాల దృష్ట్యా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రమే కోరారని చెప్పారు. సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరడం, నిజ పరిస్థితులను ప్రజలకు తెలియజేయడమే బాధ్యతాయుత నాయకత్వమని మాలవీయ అన్నారు.

**'దేశ ప్రయోజనాల కోసమే పిలుపు'**

'ఇంధనాన్ని ఆదా చేయడం, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, విదేసీ మారక ద్రవ్యాన్ని కాపాడటం, ఆత్మనిర్భరతను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రధాని పిలుపునిచ్చారు. జాతీయ ప్రయోజనాల కోసం ప్రజా భాగస్వామ్యాన్ని కోరడం కాంగ్రెస్‌కు ఉపదేశంలా కనిపిస్తోంది. ఎందుకంటే వారి రాజకీయాలు దేశ నిర్మాణం కోసం కాదు, అధికారాన్ని కాపాడుకోవడానికే పరిమితమయ్యాయి. ప్రజలను బాధ్యతగా వ్యవహరించాలని కోరడం వైఫల్యమైతే, మీకు ఇష్టమైన నెహ్రూ కూడా కాంప్రమైజ్డ్ ప్రధానినా? ఇతర దేశాల్లో యుద్ధాలు జరిగితే ద్రవ్యోల్బణ రూపంలో భారత్‌పై ప్రభావం పడుతుందని నెహ్రూ స్వయంగా చెప్పారు. అప్పుడు అది కూడా సాకేనా? లేక బాధ్యతాయుత నాయకత్వమా?' అని మాలవీయా ప్రశ్నించారు. దీనికి సంబంధించి నెహ్రూ చేసిన పాత ప్రసంగ వీడియోను కూడా మాలవీయ షేర్ చేశారు. అందులో కొరియా లేదా అమెరికా వంటి దేశాల్లో యుద్ధాలు జరిగితే భారత్‌పై ప్రభావం పడుతుందని నెహ్రూ చెప్పినట్లు పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం

**రామాపురం మే 11: ప్రజా జ్యోతి** రామాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ప్రకృతి వ్యవసాయ కూరగాయల మార్కెట్ను ఏర్పాటు చేసి విక్రయించడం జరుగుతుంది ప్రతి సోమవారం స్టాల్ ని ఏర్పాటు చేసి అధికారులకు మరియు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ముఖ్యంగా ఈరోజు రామాపురం మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి గారు వచ్చి మార్కెట్ ను సందర్శించి ఉత్పత్తులన్నీ బాగున్నాయని ఇలా వారం వారం చేయడం వల్ల కొంతవరకైనా ఆరోగ్యాలతో పాటు హాస్పిటల్ కి పోయే ఖర్చు కూడా తగ్గుతుందని తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లి ఏ డి ఏ జయరాణి గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రామాపురం మండలంలో ప్రతి వారము స్టాల్ పెడుతున్నారని వినియోగదారులు కూడా బాగా కొంటున్నారని చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో రసాయన వ్యవసాయం చేయకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని అలాగే 30 రకాలు తగ్గకుండా ప్రతి రైతు వేసుకోవాలని తెలియ జేశారు. మార్కెటింగ్ ఎం.టి రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి మండలంలోనూ ప్రతి సోమవారం స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ఇక్కడ క్యాడర్స్ తో పాటు రైతులు




కూడా ఉత్పత్తుల తెచ్చి నేరుగా విక్రయి ంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరా మిరెడ్డి సుధాకర్ నారాయణరెడ్డి వెంకటరమణ అనిత సూరం శ్రీదేవి మరియు మండల నాయకులు దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

**శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు**


**- రాత్రి "శ్రీ రామాంజనేయ యుద్ధం" నాటక ప్రదర్శనం**

**మే 11 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం జి ఉప్పలపాడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానం లో మే 12వ తేదీ మంగళవారం హనుమజ్జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వందల సంవత్సరాల గా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి గుడిని వద్దిరాల గ్రామానికి చెందిన పురోహితులైన సత్యనారాయణ ఎంతో కష్టపడి ఆయన చిన్న తనం నుండి ఆ గుడిలో ద్వీపం పెట్టి.అలాగే వచ్చిన భక్తులకు స్వామి వారి విశిష్టను తెలియచేస్తూ ఉండేవారు. తద్వారా కాలక్రమేనా గత 10 సంవత్సరాల నుండి భక్తులు ఎక్కువగా పెరిగి భక్తులు వారి కోరికలను తీర్చుకుంటూ ముడుపులు చెల్లిస్తూ అంచెల వారిగా గుడి అద్భుతంగా డవలప్మెంట్ జరిగి కమిటీ ఏర్పడి ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతున్నవి. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు గణపతి పూజ, ఆలయ సంప్రోక్షణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, విశేష అలంకరణ, అర్జనలు నిర్వహించనున్నారు. మహామంగళహారతి, యంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలు కూడా జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి దొడియం చెన్నయ్య బృందం ఆధ్వర్యంలో చెక్కభజన కార్యక్రమాలు, డ్యాన్సర్ మల్లిక ప్రదర్శనలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి 8 గంటలకు శ్రీ చైతన్య కళా స్రవంతి వారిచే "శ్రీ రామాంజనేయ యుద్ధం" పూర్తి పౌరాణిక నాటకాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నారు. తదనంతరం 5000 మందికి భోజనం సౌకర్యం ఏర్పడు చెయ్యడం జరిగింది. ఈ వేడుకలకు సి. ఆదినారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజ రుకానుండగా, సి. నారాయణరెడ్డి, సి. భూపేష్ సుబ్బ రామిరెడ్డి, సి. శివనాథరెడ్డి, యస్. నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొననున్నారు.ఈ హనుమజ్జయంతి ఉత్సవాలలో భక్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కోరారు.

# "రాయల్"సీమ పారిశ్రామిక అభివృద్ధిలో మరో కీలక అడుగు






**రాయలసీమకు 'రాయల్ ఎన్ఫీల్డ్' పరిశ్రమ**


**హర్షం వ్యక్తం చేసిన టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**హోళగుంద/ఆలూరు, మే 11, ప్రజా జ్యోతి న్యూస్ -** రాయలసీమ ప్రాంత పారిశ్రామికాభివృద్ధిలో మరో మైలురాయి నమోదైంది.ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ. 'రాయల్ ఎన్ఫీల్డ్' పరిశ్రమను రాయలసీమ ప్రాంతానికి తీసుకురావడం ద్వారా ముఖ్యంగా స్థానిక యువతకు ఉపాధి మార్గాలు సుగమం అయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ అభివృద్ధికి బాటలు వేసిన విజనరీ నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి శ్రీ నారా లోకేష్ లకు వైకుంఠం జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరిశ్రమ స్థాపనతో రాయలసీమ ప్రాంతం పారిశ్రామికంగా మరింత ప్రగతి పథంలో దూసుకుపోతుందని, స్థానిక యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని వైకుంఠం జ్యోతి ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వ అభివృద్ధి సంకల్పానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాతపట్నం నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి సి జి ఎఫ్ ఫండ్స్

## రూ.50,00,000/-లక్షలు మంజూరు -- ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషికి ఫలితం

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** గత అసెంబ్లీ సమావేశాల అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి వినతి అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50,00,000/- లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది.గత అసెంబ్లీ సమావేశాల అనంతరం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి ఆలయ అభివృద్ధి అవసరాలను వివరించి వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే ఎంజీఆర్ గారి వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వెంటనే రూ. 50,00,000/- లక్షల నిధులను మంజూరు చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి, దేవాదాయ శాఖ



Office of the Commissioner,
Endowments Department, A.P, Gollapudi.

Memo.No.P/COE/880/2026-158, Dt:30-04-2026

Sub: Endowments Department – C.G.F – Sanction of C.G.F aid to Sri Neelamani Durga Ammavari Temple, Pathapatnam (V&M), Srikakulam District – Accorded - Orders – Issued.

Ref: 1. Rc.No.A2/201793/2025,Dt.16.01.2025 from District Endowments Officer, Endowments Department, Srikakulam District.
2. Minutes of the CGF Meeting on 09.04.2026.

...

The C.G.F Committee has approved the Minutes of the meeting in the reference 2nd cited, approving the proposals for sanction of an amount of Rs.40,00,000/- from C.G.F for the following work in the subject Temple, subject to deposit of Matching Contribution as follows.

| Sl. No | Name of the Works | Estimated Amount (Rs) | Matching Contribution (Rs) | C.G.F. Sanction (Rs) |
|---|---|---|---|---|
| 1 | Improvements to temple:Construction of Compound wall to open site, Construction of Pongal sheds | 50,00,000 | 10,00,000 | 40,00,000 |

The Executive Officer / Executive Authority of the subject institution is requested to deposit the Matching Contribution within one (1) month and submit certificate from the Bank as proof of Deposit of Matching Contribution through the District Endowments Officer, so as to issue Administrative Sanction proceedings. No grant will be sanctioned from CGF if Matching Contribution is not deposited with in one (1) month from the date of this memo.

The Executive Authority is specifically instructed not to proceed for calling of tenders without depositing the Matching Contribution and without obtaining necessary administrative and technical sanctions.

K RAMA CHANDRA MOHAN
COMMISSIONER(F.A.C)

To
1. The Executive Authority of the Subject Temple. (Through Sl.No.4)
2. The Executive Engineer, Endowments, Kakinada.
3. The Dy.Executive Engineer, Endowments, Visakhapatnam.
4. The District Endowments Officer, Endowments, Srikakulam District.
5. Copy to Sthapathy in Head Office. (Through Sl.No.6)
6. Copy to "S" Section in Head Office.
7. Stock File / Extra.

Digitally signed by RAMACHANDRA MOHAN KODURI Date: 30-04-2026 12:38:50

11:55 am

మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి కి ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధితో భక్తులకు మరింత మెరుగైన




సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు పాతపట్నం ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి ఏబీవీపీ

**కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో**

**ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి**




**గుంతకల్లు మే 11 (ప్రజా జ్యోతి):** పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అనంత పురం జిల్లా కన్వీనర్ శివరాజ్ ఆధ్వర్యంలో ఏఓ కి వినిత పత్రం ఇచ్చారు. శివరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే బకాయాలను విడుదల చేయాలని, అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ గ్రామాలకు వెళ్లి అక్షరాల లక్షలు వసూలు చూస్తూ మాయ మాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు. ఇలాంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి లేనిపక్షం లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమా నికి శ్రీకారం చుడతామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర సహాయ కార్యదర్శి సాయి, కార్యకర్తలు పవన్, తరుణ్, మనీష్, భాస్కర్ పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మండల విద్యాశాఖ అధికారి-2 కబీర్ సాబ్**

**మార్లమడికిలో ఘనంగా 'బడి పిలుస్తుంది' కార్యక్రమం**








**హోళగుంద, మే 11 ప్రజా జ్యోతి న్యూస్ -** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని,తల్లిదండ్రులు తమ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని మండల విద్యాశాఖ అధికారి-2 కబీర్ సాబ్ పిలుపునిచ్చారు. మండలంలోని మార్లమడికి గ్రామంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి-2 కబీర్ సాబ్ పర్యవేక్షణలో బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్య క్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని అధికారులు సందర్శించారు. అక్కడ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, విద్యా ప్రమాణాలను చూసి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందడం విశేషమని అధికారులు అన్నారు.ప్రతి చిన్నారులను బడికి పంపి, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేష్, సి.ఆర్.పి తుకారాం, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హొళగుంద జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం




**హొళగుంద,మే 11,ప్రజా జ్యోతి -** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు.పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు స్వయంగా మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు. తమ పిల్లల విజయంలో భాగస్వాములైన ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ ఓ 2 కబీర్ సాబ్ మాట్లాడుతూ, "విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారనీ,భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి, అన్ని రంగాల్లో రాణించి సమాజానికి సేవ చేయాలి అని ఆకాంక్షించారు.ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల సహకారంతో ఈ అభినందన సభ అత్యంత ఉత్సాహభరితమైన సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీల కోసం స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి



**గుంతకల్లు మే 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ లేనందున పేద ప్రజల గర్భిణీల బయట ప్రవేట్ స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని కావున పేద ప్రజల గర్భిణీల సౌకర్యార్థం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని సోమవారం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుజాతకి సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు తోక.భారతి వినిత పత్రం ఇచ్చారు

# మానవసేవే మాధవసేవ





త్రాగునీరు ఏర్పాటు చేసిన రేఖపల్లి పి.హెచ్.సి,డాక్టర్ నీలుఫర్!..

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..

**వి.ఆర్.పురం,మే11(ప్రజాజ్యోతిప్రతినిధి)** మానవసేవే మాధవసేవ ప్రజలదాహార్తి తీర్చేందుకు "చల్లనిత్రాగునీరు' 'సౌకర్యం కల్పించాలనే సంకల్పం,రేఖపల్లి డాక్టర్ నీలుఫర్, కిఆలోచన రావడం, అద్భుతమని, తెలుగు దేశంపార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, పేర్కొన్నారు. సోమవారం, సంతమార్కెట్ లో రేఖపల్లి పి. హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు, త్రాగునీరుసౌకర్యం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాట్లాడుతూ వేసవి ఎండలను దృష్టిలోపెట్టుకుని సంత మార్కెట్ లో వ్యాపారుల కోసం,వారాంతపు సంతలో ప్రజలకోసం త్రాగునీరు ఏర్పాటు చేయడం, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం, మంచిఆలో చనగా ఆయన అభివర్ణించారు. ఎండాకాలం సంతలోసరు కులకోసం వచ్చే ఏజెన్సీ వాసులకోసం,చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయడం డాక్టర్ నీలుఫర్,మంచి తనానికి నిదర్శనంగా ఉందన్నారు.ఈ మంచినీటి త్రాగునీరు,ఏర్పాటు కార్యక్ర మంలో ఆశాకార్యకర్తలు సంత వ్యాపారులు,ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# ఎస్సీ హోదా కోసం కదం తొక్కిన దళిత క్రైస్తవులు

వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించిన దళిత క్రైస్తవులు

మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన దళిత క్రైస్తవులు

సహనం కోల్పోతే ఇక సమరమే!

: దళిత ప్రజాసంఘాలు వెల్లడి





**మే 11 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలుగానే కొనసాగించాలని కోరుతూ సోమవారం ఎమ్మిగనూరు యోజకవర్గ పాస్టర్ల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి వేలాదిమంది దళిత క్రైస్తవులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేశారు. ముందుగా దళిత క్రైస్తవులు, దళిత సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పట్టణంలోని యం.బి.చర్చి నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పురవీధులను నినాదాలతో హోరెత్తించారు. అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం టౌన్ పాస్టర్ల కమిటి అధ్యక్షులు పాస్టర్ ఎలీషా,రూరల్ పాస్టర్ల కమిటి అధ్యక్షులు పాస్టర్ పి.యోహాను, ఎం.బి.యెరూషలేము చర్చి పాస్టర్ రెవరెండ్ జయరాజు బండెల ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన జరిగింది. మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి తహశీల్దార్ బి. శ్రీనివాసులు కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దళితులు క్రైస్తవం, ఇస్లాం మతం మారినంత మాత్రాన కులం మారడం లేదని, సామాజిక అసమానతలు తొలగిపోలేదని చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో గౌరవ సుప్రీంకోర్టు చర్చికి వెళ్లే దళితులకు రిజర్వేషన్ల వర్తించవని, ఎస్సీ కోల్పోతారని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. దళితులకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయే అర్థం కావడంలేదని ప్రశ్నించారు. దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అగ్రకులాలు మతం మారితే వారి కులం మారదు, ఎస్టీలు సైతం మతం మారితే ఎస్టీలుగానే పరిగణిస్తున్నప్పుడు దళితులకు మాత్రమే ఈ షరతు విధించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన చెందారు. నాడు గుడిలోకి రానివ్వకుండా, నేడు చర్చికి పోనివ్వకుండా చేస్తున్నారు. మేము ఏ దేవుని మొక్కాలని ప్రశ్నించారు.ఎస్సీలు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు.1950 లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తరంలోని వివక్షాత్మక నిబంధనలను రద్దు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్విచారణకు రాజ్యాంగ పెంచుకు పంపాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కొనసాగించేలా అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. ఎస్సీ హోదాపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తే గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సహనం కోల్పోతే సమరానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దళిత క్రైస్తవులపై దాడులు జరిగితే సహించేది లేదని, మౌనం వీడి దళిత క్రైస్తవులు సత్తాను చాటుతామన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్), మాల మహానాడు, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసిసి), సిపిఐ ,వైయస్సార్సీపి, ఎం.ఈ.ఎఫ్, న్యాయవాదులు, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి), రన్ ఫర్ జీసస్ కమిటి, దళిత రచయితల సంఘం (దరసం), జై భీమ్ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఎంపీజే, పూలే - అంబేద్కర్ ఐడియాలజీ కమిటి, బి.ఎస్.ఎస్., పూలే,అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి, ఆంధ్రప్రదేశ్ దళిత వాడల అభివృద్ధి కమిటి ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. దళిత క్రైస్తవ ఉద్యమానికి, పాస్టర్ల కమిటీకి సంఘీభావం తెలియజేసి మద్దతును ప్రకటించారు.

# శివనామ స్మరణతో మారుమోగిన బుట్టాయిగూడెం శివాలయం





సోమవారం అన్నసంతర్పణకు తరలివచ్చిన భక్తులు

ప్రతి సోమవారం నిరంతర అన్నదాన సేవలు కొనసాగిస్తాం: ఆలయ కమిటీ

**ఎటపాక, మే 11 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన ఎటపాక మండలంలోని బుట్టాయిగూడెం శివాలయం సోమవారం భక్తిపారవశ్యంతో మునిగితేలింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. శివయ్యను దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారుమోగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని భక్తిపూర్వకంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధి కుసుమరాజు సురేష్ మాట్లాడుతూ, పరమశివుని కృపాకటాక్షాలతో ప్రతి సోమవారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆకలితో ఉన్న భక్తుల ఆకలి తీర్చడమే ప్రధాన లక్ష్యంగా ఈ సేవా యజ్ఞాన్ని చేపట్టామని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవను మేళవిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి భక్తులందరూ సహకరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావు తదితరులు, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సేవలందించారు.

## రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి

గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర పిలుపు

ఎటపాకలో పోస్టర్ ఆవిష్కరణ



**ఎటపాక, మే 11 (ప్రజాజ్యోతి):** ఈ నెల 24, 25, 26 తేదీలలో రంపచోడవరంలో నిర్వహించనున్న రేలా ఉత్సవాలను గిరిజనులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర పిలుపునిచ్చారు. సోమవారం ఎటపాకలో ఎంఈఓ-2 సరియం రాజులతో కలిసి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను (పోస్టర్లను) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ దొర మాట్లాడుతూ గిరిజన తెగల విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని భావితరాలకు అందించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "ఆధునిక కాలంలో గిరిజన అస్తిత్వాన్ని కాపాడుకోవాలంటే మన సంప్రదాయాలను గౌరవించుకోవాలి. గిరిజన సమాజాల సాంస్కృతిక వేడుకలే ఈ రేలా ఉత్సవాలు" అని అన్నారు. సంస్కృతి పరిరక్షణ అంతరించిపోతున్న గిరిజన ఆచారాలను కాపాడుకోవడం, కళల ప్రోత్సాహం గిరిజన జానపద కళాకారులకు వేదిక కల్పించడం, సామాజిక ఐక్యత తెగల మధ్య ఐక్యతను పెంపొందించడం యువతలో అవగాహన నేటి తరం యువతకు తమ మూలాలను తెలియజేయడం రేలా ఉత్సవాల ముఖ్య ఉద్దేశాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పూణెం వెంకటరావు, బుద్ధుల భద్రయ్య, సవలం రాము, సీసం అర్జున్, భీష్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతా రాములాంటి పుణ్యదంపతులకు పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు



**బనగానపల్లె :మే= 11 ప్రజాజ్యోతి** మంచి మనసున్న నాయకులు ,అభివృద్ధి కి మారు పేరు అందరినీ ఆప్యాయంగా పలకరించి నియోజకవర్గం మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం, నాయకులు కార్యకర్తలకు ఏ ఆపదలో ఉన్న ఎల్లప్పుడూ నేను ఉన్నానంటున్న దంపతులు సాక్షాత్తు సీతా రాముల్లాంటి పుణ్య దంపతులు మా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే,పొలిట్ బ్యూరో సభ్యులు, గౌరవనీయులు శ్రీ రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మాత్యులు బిసి జనార్దన్ రెడ్డి పచ్చదనం పరిశుభ్రత "" నా బనగానపల్లె - నా ఆరోగ్యం చైర్మన్ గారైన ఇందిరా రెడ్డి దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు మీరు ఇలాంటి" పెళ్లి రోజు" వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ,ఆయురారోగ్యాలతో, కలిగి ఉండాలి అని రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనసు పూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటూన్న మీ నియోజకవర్గ ప్రజలు.

## ఆపదలో ఆదుకున్న సీఎం రిలీఫ్ ఫండ్

ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.44 వేల చెక్కు

కూనవరం గ్రామంలో హర్షం -- ఎమ్మెల్యే శిరీషదేవి కృషి ఫలితం



**కూనవరం, మే 11 (ప్రజాజ్యోతి):** కూనవరం గ్రామానికి చెందిన బొర్రా నరసింహారావు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఆయన కుమారుడు కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఒక ఆపరేషన్ జరగగా, రెండో శస్త్రచికిత్స కోసం భారీగా నిధులు అవసరమయ్యాయి.. ఈ విషయం తెలుసుకున్న గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి వెంటనే స్పందించి, పార్టీ సహచరులతో కలిసి సమస్యను నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయంగా రూ.44,000 చెక్కును మంజూరు చేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం అందడం పట్ల బొర్రా నరసింహారావు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి సహాయం చేస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు హెచ్. రవికి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటాయని గ్రామస్తులు పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు ఎంపీలు ఘన స్వాగతం



**నంద్యాల:మే= 11 ప్రజాజ్యోతి** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ ఎంపీలు ఘన స్వాగతం పలికినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యు రాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకోగానే పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించామన్నారు. అనంతరం, ముఖ్యమంత్రి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారని, ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్రం నుండి రావాల్సిన నిధులు విషయంలో ఎంపీలకు దిశానిర్దేశం చేశారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారన్నారు.

# కాకినాడ జిల్లా గొల్లప్రోలు

**(ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి అంజూరి రాంబాబు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం . గొల్లప్రోలు 2 16 జాతీయ రహదారిపై తాడిపర్తి పొంత రోడ్డు . జంక్షన్ వద్ద సోమవారం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి అంజూరి రాంబాబు మజ్జిగ పంపిణీ చేశారు. మండుటెండర్లో ఎండల తీవ్రత కు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రజల దాహతిని తీర్చేందుకు దారి పొడ వున వెళ్లే ప్రయాణికులకు , పనులు చేసుకునే సామాన్యులకు, వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజూరి రాంబాబు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ప్రారంభమైన నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీరేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. వేసవికాలంలో చల్లని మజ్జిగ అందించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో అసలైన ఆనందం ఉందని అంజూరి రాంబాబు పేర్కొన్నారు. రాజకీయాలంటే ఓట్లు, సీట్లు కాదని ప్రజలకు సేవ చేయడమే అని ప్రజల కష్టాల్లో పాలు పంచుకోవడమే వైఎస్ఆర్సిపి లక్ష్యం ఆయన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి అంజూరి రాంబాబు, అంజూరి మహేష్,సొసైటీ చైర్మన్ సూరిశెట్టి సూరిబాబు, పున్నం ప్రసన్నకుమార్, చుక్కల లోవరాజు, క్రర్రీ సత్యనారాయణ, అమజులు గని , వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

**విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు కు గుంతకల్లు డిపో నుండి బస్సులో ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎంకు సిపిఐ వినతి**

**గుంతకల్లు మే 11 (ప్రజా జ్యోతి):** ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు ఆర్టీసి డిపో నుండి విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు నగరాలకు బస్సులు నడపాలని అలాగే గుంతకల్లు ఆర్టీసీ బస్టాండులో ప్రయాణి కుల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలో త్రాగడానికి నీళ్లు, ప్రయాణికులకు కుర్చీలు, ఫ్యాన్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని గుంతకల్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ను సిపిఐ బృందం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు నగరాలకు గతంలో గుంతకల్లు డిపో నుండి బస్సులు ఉండేవని వాటిని తీసి వెయ్యడంతో ఇప్పుడు ఈ నగరాలకు వెళ్లే ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు కావున ఈ నగరాలకు బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఆర్టీసీ సేవలు అందించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బస్సులు ప్రవేశపెట్టిన తర్వాత ప్రయాణికులు రద్దీ పెరిగి పోవడంతో ఉన్న బస్సులతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికులకు త్రాగటానికి మంచి నీళ్లు, కుర్చీలు, ఫ్యాన్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ప్రయాణికుల కొరకు ప్రధానంగా దాతలు భూములు ఇవ్వడం జరిగింది. ఆర్టీసీ సమస్త ప్రయాణికులకు ఉపయోగించకుండా ఆర్టీసీ సంస్థకు ఆదాయం పెరుగుద లకు స్థలాలు బాడుగులకు ఇవ్వడం వల్ల ప్రయాణికులకు చాలా ఇరుకు అవుతుందని, అందువలన బస్టాండ్ కాంపౌండ్ పరిధిలో ఎటువంటి హోటల్, షాపులు మొదలగునవి ఉండకూడదని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు దొంగల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, కావున ప్రయాణి కులకు తగ్గట్టుగా వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మురళీకృష్ణ ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసులు సిపిఐ నాయకులు మల్లయ్య నాయకులు ఉమర్ భాష గడ్డం భాష మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



## చెందుర్తి వీఆర్ఓ పై చర్యలు తీసుకోండి అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య౫ా×ఖుఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గ్లొప్రోలు మండల పరిధి చెందుర్తి గ్రామం శివారు అక్రమ చాపల చెరువులు తవ్వకాలు మరియు ప్రభుత్వ చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు మరియు చాపల చెరువును తవ్వించిన వారిపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ లో వీఆర్వో పై గొల్లప్రోలు మండల తాసిల్దారు ఫిర్యాదు .ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమస్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు మాట్లాడుతూ సుమారు 15 రోజుల పైబడి గ్రామంలో చెరువులు తవ్వుతున్న తవ్వకాలను చూస్తూ కనీసం వాటి పై స్పందించకుండా అధికారులకు తెలియకుండా అక్రమార్కులకు అధికారులకు మధ్యలో గొడవలే ఉండి చెరువులు తవ్వడానికి వీఆర్వో సహకరించారంటూ అంజిబాబు అన్నారు కొంతమంది మీడియా మిత్రులు దీనిపై వివరణ అడిగిన అక్కడ అటువంటిది ఏమీ జరగటం లేదని కావాలంటే చూసుకోండి అంటూ తప్పుడు సమాచారం అందించాడంటూ ఆయన అన్నారు ప్రభుత్వ సంబంధించిన చెరువు సుమారు 8.41 ఎకరాల భూమి కబ్జా చేసి యదయచ్చుగా చెరువు నిర్మాణం చేసినప్పటికీ నాకు తెలియదు అంటూ వీఆర్ఓ సమాధానం ఇవ్వడం సరి కాదంటూ ఆయన అన్నారు అలాగే అటు కొడవలి ఇటు చందుర్తి మంచినీటి చెరువులు ఉన్నాయని వాటి మధ్యలో మిగిలి ఉన్న చాపల చెరువులకు పరిమిషన్లు ఇస్తే గ్రౌండ్ వాటర్ పొల్యూట్ అయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికే పట్టణాలు గ్రామాలు అని తేడా లేకుండా వాటర్ ప్లాంట్ లో మంచిది తాగే దుస్థితి వచ్చిందని ఇప్పుడు చేపల చెరువుల పేరుతో రొయ్యల చెరువులకు పరిమిషన్లు ఇస్తే ఇక మంచి మీరు లేని గ్రామాలులొ కూడా దొరికే పరిస్థితి ఉండదని ఆయన అన్నారు అలాగే చెందుర్తి వీఆర్వో అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మరియు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు నిద్రపోతున్న మామూళ్ల మత్తులో ఊగుతున్న మీడియా మిత్రులు అధికారులు చేస్తున్న తప్పులను బయటికి తీసుకొస్తుంటే వాళ్లపై కొంతమంది డివిజన్ స్థాయి అధికారులు మీడియా మిత్రులపై దాడులు చేయాలంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేసినట్టే అని ఎప్పటికైనా ప్రజలకి అధికారులకి ప్రభుత్వాలకు వారదులుగా ఉండే వాళ్లే ఫోర్త్ ఎస్టేట్ మీడియా మిత్రులని తెలుసుకుని మాట్లాడితే డివిజన్ స్థాయి అధికారులు బాగుంటుందని ఇప్పటికైనా నిధి నిజాలు తెలుసుకుని దోషులపై కఠిన చర్యలు తీసుకోకపోతే దశల వారి పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు డి నారాయణ మూర్తి ,ఖఊట్ఒ నియోజకవర్గ నాయకులు గొర్ల శివ రాజు శివ తదితరులు పాల్గొన్నారు.



## కొలుములపేటలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీభోగేశ్వర ఆలయ నవమ వార్షికోత్సవం

**చాగలమర్రి , మే 11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం కొలుములపేట గ్రామంలోని పార్వతీ సమేత శ్రీ భోగేశ్వర స్వామి వారికి ఆలయ నవమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యములో గణపతి పూజ , పుణ్యాహవాచనం , నవగ్రహ పూజ , ప్రధాన కలశారాధన స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకాలు , హోమాలు అనంతరం ఆలయ కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస శర్మ , లక్ష్మీ కాంత్ శర్మ , కిషోర్ శర్మ , శరత్ శర్మ నాగ ఫణీంద్ర శర్మ , చరణ్ కుమార్ శర్మ , ఆధ్వర్యములో పార్వతి సమేత శ్రీ భోగేశ్వర స్వామి వార్లకు విశేష పూజలు జరిపించి ఆలయ నవమ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం అంతరాష్ట్ర రాతి దూలం పోటీలు ఎద్దుల పంద్యాలు ఏర్పాటు చేసారు. తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు

**గంజాయి అక్రమ రవాణాపై సాలూరు ఆర్టీసీ అధికారుల నిఘా**




మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సాలూరు డిపో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం సాలూరు బస్టాండ్ ప్రాంగణంతో పాటు లాజిస్టిక్స్ (పార్సెల్) కౌంటర్ల వద్ద డిపో మేనేజర్, హెడ్ కానిస్టేబుల్ కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సుల్లో మరియు పార్సెల్ సర్వీసుల ద్వారా గంజాయి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రయాణికులు, లైసెన్స్డ్ పోర్టర్లు, డ్రైవర్లు మరియు కండక్టర్లతో సమావేశమై మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించారు. బస్సుల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే లేదా అపరిచిత వ్యక్తులు ఇచ్చే పార్సెల్స్ పట్ల సిబ్బంది మరియు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి. గంజాయి రవాణా చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా ఆర్టీసీ అధికారులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ?బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఈ యాంటీ-డ్రగ్ ప్రోగ్రామ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## నేడు హనుమాన్ జయంతి



**కోవెలకుంట్ల:మే= 11 ప్రజాజ్యోతి** నేడు మంగళవారం 12వ తేదీ హనుమాన్ జయంతి సందర్భంగా మన కంపమల్ల మెట్ట దగ్గర శ్రీ అజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 7 గంటల నుండి భక్తుల చేత అభిషేకాలు, ఆకు పూజ సహస్ర నామ అర్చన విశేష పూలలంకరణ మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం 12 గంటలకు వడ్డబోయిన పెద్ద నరసింహ్మారెడ్డి వడ్డబోయిన చిన్న నరసింహ్మారెడ్డి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అన్నదానశీ జరుగును, సాయంకాలం ఆరు గంటలకు ప్రత్యేక బృద్దాలచేత బజన కార్యక్రమం ఎర్పాటు చేయబడినది బంధువులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము, శ్రీఅంజనేయ స్వామి దేవాలయం వడ్డబోయిని బ్రదర్స్ కంపమల్ల.

## వాటర్ ప్లాంటు నుబాగు చేయండ్డి మహప్రబో



**కోవెలకుంట్ల:మే=11 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని ఎల్ఎం కాంపౌండ్ నందు ౦ష హాస్టల్ దగ్గర మినరల్ వాటర్ ప్లాంట్ గత కొన్ని రోజులుగా పనిచేయడం లేదు..మంచి నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు..మంచి నీళ్ల కోసం మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లవలిసి వస్తుంది.. ఇక్కడ వాటర్ ప్లాంట్ లో మిసినరీ కూడా చెడిపోయింది వాటర్ పూరిఫై కాకుండా వచ్చాయి.. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించవలసిందిగాఎల్ఎంకాంపౌండ్ ప్రజలు కోరుచున్నారు.

## నంద్యాల పాత్రికేయులకు ఆహ్వానం



**నంద్యాల:మే=11 ప్రజాజ్యోతి** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో గుంతకల్లు వయా నంద్యాల మీదుగా మార్కాపురం రోడ్డు వరకు నూతన రైలు ఈ నెల 12 వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు అతి థులు ప్రజా ప్రతినిధులు, రైల్వే ఉన్నతాధికారులచే ప్రారంభం జరుగును, నంద్యాల రైల్వే స్టేషన్ ఆవరణలోని ఒకటవ ఫ్లాట్ ఫారం వద్ద సభ సాయంత్రం 3.30 గంటలకు జరుగును, 4 గంటలకు నూతన రైలుకు పూజ, ప్రారంభం జరుగుతుంది. నంద్యాల పాత్రికేయ మిత్రులందరూ రేపు అనగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నంద్యాల రైల్వే స్టేషన్ ఒకటవ ఫ్లాట్ ఫారం కు సకాలంలో హాజరు కాగలరని మనవి. చంద్రశేఖర్, నంద్యాల రైల్వే స్టేషన్ మేనేజర్.

# కోవెలకుంట్ల పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక రైలు ప్రయాణం దూరం


**నంద్యాల:మే= 11 ప్రజాజ్యోతి** ఇది వరకే నడప బడుతున్నటువంటి గుంటూరు తిరుపతి గుంటూరు 17261/17262 రైలు అతి త్వరలో తిరుపతి,చిత్తూరు మీదుగా తమిళనాడు రాష్ట్రంలోని తిరుచనాపల్లి వరకు పొడిగించబడుతున్నది ఈ పొడిగింపు ద్వారా తిరుమల, చిత్తూరు సమీపంలోని కాణిపాకం వినాయకుడు, వెల్లూరు లోని విఐటి యూనివర్సిటీ మరియు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సియంసివైద్య కేంద్రాలతో పాటుగా ఆధ్యాత్మిక పర్యటక కేంద్రమైనటువంటి సిరిపురం గోల్డెన్ టెంపుల్,అరుణాచల ఈశ్వరుడు,విల్లుపురం ప్రాచీన శివాలయం,శ్రీరంగంలోని వైష్ణవాలయాలు తిరుచనాపల్లిలోని జంబుకేశ్వర శివాలయాన్ని దర్శించుకోవచ్చును. ఈ రైలు ద్వారా ఆధ్యాత్మిక తో పాటు విద్యార్థులకు విజ్ఞాన కేంద్రం అయినటువంటి విఐటి యూనివర్సిటీ మరియు సిఎంసి హాస్పిటల్ లను అది తక్కువ ఖర్చులతో చేరుకొని లబ్ధిని పొందవచ్చును ఈ రైలు తమిళనాడు రాష్ట్రం వరకు పొడిగించడం ఒక విధంగా సంతోషించదగ్గ పరిణామం అయినప్పటికీ ఈ రైలుకు శాశ్వతమైనటువంటి నిలుపుదలను కోవెలకుంట్ల రైల్వే స్టేషన్లో లేనందున పైన తెలిపినటువంటి అన్ని సౌకర్యాలకు పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలు మరియు సమీప మండల ప్రజలు ఉపయోగించుకోవడానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది ఇదివరకే ఎన్నోసార్లు రైల్వే శాఖ ఉన్నత అధికారులకు మరియు సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లిన ఈ రైలుకు శాశ్వతమైనటువంటి నిలుపుదలను కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు ఏర్పాటులో విఫలం కావడం నేడు కోవెలకుంట్ల మండల మరియు చుట్టుపక్కల మండల ప్రజానీకానికి శాపంగా మారనున్నది ఇప్పటికైనా ఈ సమస్యపై నాయకులు స్పందించి ఈ రైలుకు కోవెలకుంట రైల్వే స్టేషన్ నందు శాశ్వతమైన నిలుపుదల ప్రతిపాదనను అమలు చేయుటలో విజయం సాధిస్తారని కోవెలకుంట్ల మరియు చుట్టుపక్కల మండల ప్రజానీకం తరపున చేతులెత్తి విన్నవించుకుంటున్నారు



# ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి భూముల రీ-సర్వే చేయడం అన్యాయం

**పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన కుంజ శ్రీను**

**ఎటపాక, మే 11 (ప్రజాజ్యోతి)** :ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న రాజ్యాంగ రక్షణలను, చట్టాలను పక్కనపెట్టి నిబంధనలకు విరుద్ధంగా భూముల రీ-సర్వే నిర్వహించడం అన్యాయమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం రంపచోడవరం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌ను కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోని దేవదాయ మరియు ప్రభుత్వ భూములను గిరిజనేతరులు అక్రమంగా కబ్జా చేసి నివాసాలు, తోటలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు.ప్రస్తుతం జరుగుతున్న రీ-సర్వేను అడ్డం పెట్టుకుని కబ్జాదారులు ఆ భూములపై శాశ్వత హక్కులు పొందేందుకు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు.హైకోర్టు (పిఐఎల్ 11/2021) ఉత్తర్వులను సైతం పట్టించుకోకుండా గిరిజనేతరులకు భూ హక్కులు కల్పించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఆ భూములను స్వాధీనం చేసుకుని స్థానిక ఆదివాసీలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ సమస్యల పరిష్కారం కోరుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి పాఠశాలలో వెంటనే ఏఎన్ఎంలను నియమించాలని కుంజ శ్రీను కోరారు. సీజనల్ వ్యాధుల సమయంలో వైద్య సేవలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలి. అదనపు పనిభారంతో వెట్టిచాకిరీ చేస్తున్న వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలి. ఖాళీగా ఉన్న ఫోర్త్ క్లాస్ ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. నర్సాపురం క్వారీ వివాదంలో విచారణ పేరుతో ఆదివాసీలపై దాడులు చేయించిన రంపచోడవరం తహసీల్దార్ మరియు మైనింగ్ ఏడీలపై వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఆదివాసీలపైనే కేసులు నమోదు చేయడం ఏకపక్షమని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు బల్లెం గంగాభవాని, కోటం రాజన్న దొర తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంలో జాప్యం సహించం

**నాణ్యత ప్రమాణాలతో పీజీఆర్ఎస్ అమలు చేయాలి : కలెక్టర్**

**బాపట్ల మే 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల నుంచి వచ్చే పీజీఆర్ఎస్ అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్జీల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 138 అర్జీలు నమోదయ్యాయని తెలిపారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపగా, మరికొన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి వేగంగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు, వారానికొకసారి, నెలవారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని హెచ్చరించారు. చెరుకుపల్లి మండలంలో 11 అర్జీలు పెండింగ్‌లో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, దేవాదాయ శాఖలో 48, జలవనరుల శాఖలో 11 అర్జీలు నమోదైన విషయాన్ని సమీ క్షించారు. కర్లపాలెం మండ లంలో అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయక పోవడంపై తహసీల్దార్‌ను నిలదీ శారు. ప్రస్తుతం పెండిగ్‌లో ఉన్న 261 అర్జీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశి ంచారు. ప్రజల అభిప్రా యాల నూడా సేకరిం చనున్నట్లు వెల్లడిం చారు. జనగణన ప్రక్రియ ఇంకా ప్రారంభంకాని ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని స్కిల్ హబ్‌లను సమర్థంగా నిర్వహిస్తూ ఈ ఏడాది 5,520 మంది యువ తకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా జాబ్ మేళాలు నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అర్జీదారుడు సంతృప్తి చెందేలా,నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలి

**- తహసీల్దార్ సంజీవ రెడ్డి**

**దువ్వూరు,మే11 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మీ,ఎంఈవో రమణయ్య, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఏపీఓ లక్ష్మి నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,లేబర్ కోడ్స్ పత్రాలు దగ్ధం - సిఐటియు



**చింతూరు, మే-11: ప్రజా జ్యోతి** కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ దేశావ్యాప్తంగా అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు నోటిఫై చేసి ప్రకటించడం కార్మికులకు తీవ్రమైన నష్టం అని తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో చింతూరు లో లేబర్ కోడ్స్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు. వెంకట్ మాట్లాడుతూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికులను మరింత దోపిడీ చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కార్మిక చట్టాలు సవరణ చేసి లేబర్ కోడ్స్ తీసుకోచ్చిందని దుయ్యబాట్టారు. 8 గంటల పనివిధానం, కనీస వేతనం, సంఘం ఏర్పాటు, సమ్మె హక్కు వంటి కనీస హక్కులకు కేంద్రం తూట్లు పొడిచిందని ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే కార్మికులకు నష్టం చేసి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక చట్టాలకు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీసం సురేష్, చింతా రాంబాబు, రాజయ్య, నాగేష్, రాజేశ్వరి,సుబ్బమ్మ,చిన్నయ్య, దుర్గారావు, సునీత, కనక లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవలో కండాపు శ్రీనివాసరావు

**- వీధి లైట్లు వెలగక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు**

**- చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించిన శ్రీనివాసరావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో గత ఎన్నో నెలలుగా వీధి లైట్లు వెలగక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో రాత్రి సమయంలో చీకటి పరిస్థితులు నెలకొని రాకపోకలకు ఇక్కట్లు పడేవాడు. ఈ సమస్యను గ్రామ ప్రజలు టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి స్పెషల్ ఆఫీసర్ ,పంచాయతీ సెక్రటరీ తో సమన్వయం చేసుకుని సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి అధికారులు తక్షణమే స్పంచించి గ్రామంలో ఉన్న విద్యుత్ లోపాలను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టారు. వీరి సమష్టి కృషితో వీధి లైట్ల సమస్యకు పరిష్కారం ఏర్పడి గ్రామంలో చీకటి తొలగి మళ్లీ వెలుగులు ఏర్పడ్డాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా వ్యవహరించిన కండాపు శ్రీనివాస్ రావు కు గ్రామస్తులు ఈ సందర్భంగా క్రితంతకు తెలిపారు.

## మండలంలో త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

**- ఎటువంటి త్రాగునీటి బోర్వేల్ సమస్యలు ఉన్నా తక్షణమే తెలియజేయాలి**

**- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** వేసవికాలం దృష్ట్యా పొందూరు మండలంలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా ప్రత్యేక దృష్టి వహించడం జరుగుతుందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న 29 పంచాయతీల్లో ఏ గ్రామంలో త్రాగునీరు బోర్వేల్స్ మరమ్మత్తులకు గురైతే మండల పరిషత్ సీనియర్ సహాయకులు కే ఆంజనేయులు ఫోన్ నెంబర్ : 6309828237 , జోగి శివ ఫోన్ నెంబర్ : 9701589810, కె శ్యామల రావు ఫోన్ నెంబర్ : 9573594145 ఈ నంబర్లకు ఫోన్ చేసి సమస్యను తెలియజేయాలని కోరారు. సమస్యను తెలిపిన వెంటనే మెకానిక్స్ ఆ గ్రామానికి చేరుకుని బోర్వేల్ మరమ్మత్తులు చేపట్టి సమస్యకు పరిష్కారం కల్పిస్తారని తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అనుమతులు లేని చర్చి నిర్మాణాన్ని ఆపాలని

**ఎంపీడీఓ వినతిపత్రం అందించిన గ్రామస్తులు**



**దువ్వూరు,మే11 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కానగూడురు గ్రామంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా చేపడుతున్న చర్చి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు మరియు హిందూ ధర్మ పరిరక్షణ సంఘం నాయకులు సోమవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. హిందువులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో, బయటి వ్యక్తులు ఒక సొసైటీగా ఏర్పడి నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణం సాగిస్తున్నారని, ఇది స్థానికుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా భవిష్యత్తులో శాంతిభద్రతల సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తులు చట్టబద్ధమైన అనుమతులు చూపించే వరకు పనులను ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు మాచనూరు సుబ్బారాయుడు, మాజీ మండల అధ్యక్షుడు అమ్మిరెడ్డి మనోహర్ రెడ్డి, ఈరంశెట్టి శివయ్య, పెద్ద సూరయ్య, నాగేంద్ర మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


# మూల్యాంకన విధుల పారితోషికం చెల్లింపులో జాప్యం తగదు

**– యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విమర్శ.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 11 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి పరీక్షలు, మూల్యాంకన విధుల నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికాన్ని చెల్లించడంలో జాప్యం తగదని, తక్షణమే చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఓ షేక్ శంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి రెండు మాసాలు కావస్తున్నా, పరీక్షల విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్స్ కు అలాగే మూల్యాంకన విధులు నిర్వహించిన చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంట్లకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకపోవడం తగదన్నారు. ఉపాధ్యాయులు వేసవి తీవ్రతను ఎదుర్కొంటూ సుదూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలకోర్చి విధులు నిర్వహించినప్పటికీ వారికి చెల్లించాల్సిన పారితోషికాన్ని సకాలంలో చెల్లించకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పారితోషికం చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పదవ తరగతి విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికాన్ని చెల్లించారని పేర్కొన్నారు. కడప జిల్లాలో మాత్రం చెల్లింపులు లేవన్నారు. అలాగే గత ఏడాది పదవ తరగతి పరీక్షా విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పారితోషికాన్ని చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యా శాఖాధికారి స్పందించి తక్షణం చెల్లింపులకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విడుదలైన బడ్జెట్ మేరకు తక్షణమే ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని, రెండు మూడు రోజుల్లోనే ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తామని, గత ఏడాదికి సంబంధించిన పరీక్షా విధుల పారితోషికం చెల్లింపుకు సంబంధించి బడ్జెట్ కొరకు ప్రభుత్వానికి లేఖ రాశామని, నిధులు రాగానే వాటిని కూడా చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.డి.దేవదత్తం, జె.వి.సుబ్బారెడ్డి, ఎస్.మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.


# అభిచర్లలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల మృతి






**ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బైక్.. మరొకరి పరిస్థితి విషమం**

**కూనవరం, మే 11 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల పరిధిలోని అభిచర్ల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగం ముగ్గురు యువకుల ప్రాణాల మీదకు తెచ్చింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమాదం జరిగిందిలా.. కూనవరం ఎస్సై బి. రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పంద్రాజుపల్లి గ్రామం నుండి ముగ్గురు యువకులు ఒకే బైక్‌పై చింతూరు వైపు వెళ్తున్నారు. ఇదే క్రమంలో చింతూరు నుండి కూనవరం వైపు వస్తున్న కాంకర్ లోడ్ ట్రాక్టర్ ట్రక్కును అభిచర్ల సమీపంలో వీరి బైక్ వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద దాటికి బైక్‌పై ప్రయాణిస్తున్న పంద్రాజుపల్లి గ్రామానికి చెందిన వంజం లక్ష్మణ్ (24), మల్లూరు గ్రామానికి చెందిన పద్దం కార్తీక్ (25) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ నుజ్జునుజ్జు కావడంతో మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యం స్థానికులను కలచివేసింది. ఈ ప్రమాదంలో అభిచర్ల గ్రామానికి చెందిన శ్యామల భీమేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని కూనవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనా స్థలానికి చేరుకున్న కూనవరం పోలీసులు మృతదేహాలను పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగమా లేక బైక్ అదుపు తప్పిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ప్రజలకు మరింత విస్తృత సేవలు చేయాలంటే ఆరోగ్యం ఎంతో ముఖ్యం


నంద్యాల:మే=11 ప్రజాజ్యోతి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దు: శ్రీ పవన్ కళ్యాణ్ గారికి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచనలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి కుటుంబంతో ఆప్యాయంగా ముచ్చటించిన గౌరవ ప్రధానమంత్రి మార్క్ శంకర్ సొంతంగా రూపొందించి అందించిన వెల్కమ్, థాంక్యూ కార్డులు చూసి ముచ్చటపడ్డ శ్రీ మోదీ ప్రఖ్యాత హిందీ కవి రాంధారీ సింగ్ దినకర్ జీ కవిత వినిపించిన అకీరా నందన్ ఆద్య, పలీనా అంజని చదువులు గురించి అడిగిన శ్రీ మోదీ జీ శ్రీమతి అన్నా కొణిదెల గారితో సంభాషణల్లో రష్యన్ పదాలు పలికిన గౌరవ ప్రధాన మంత్రి 'ఎవరూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి. మీరు ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించాల్సిన అవసరం ఉంది. అలా చేయాలంటే మీరు ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహిస్తూ శ్రద్ధ చూపించాలి' అని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి హితవు చెప్పారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని శ్రీ పవన్ కళ్యాణ్ గారి నివాసానికి శ్రీ నరేంద్ర మోదీ విచ్చేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ , కుటుంబ సభ్యులు హార్దిక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆరోగ్యం గురించి, శస్త్ర చికిత్స గురించి వాకబు చేసి పరామర్శించారు. గత కొన్నేళ్లుగా సాగించిన పర్యటనల్లో దుమ్ము ధూళి రేగిపోయి – సైనస్ లోకి చేరిపోయి ఒక చిన్నపాటి గట్టి బాల్ మాదిరిగా మారిపోయి తీవ్ర ఇబ్బంది కలిగించి ఇన్ఫెక్షన్ అయిందని, కంటిపైనా ప్రభావం చూపిందని... ఆ క్రమంలో ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ (ఫేస్) చేశారని శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇంకా ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని శ్రీ మోదీ అడి. భుజాల దగ్గర మజిల్ కి గతంలో తగిలిన గాయాలు ఇప్పుడు ఇబ్బందిపెడుతున్నాయని, రొటేటర్ కఫ్ ఇంజ్యూరీ అని వైద్యులు తెలిపారని, వాటికి సర్జరీలు చేయాల్సి ఉందని, స్పైనల్ కార్డ్ కి సంబంధించి సమస్య ఉందని శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ నరేంద్ర మోదీ హితవు చెబుతూ 'ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వద్దు. మీరు ఈ సమాజానికి చేయాల్సింది ఎంతో ఉంది' అని పలు సూచనలు చేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి సతీమణి శ్రీమతి అన్నా కొణిదెల గారితో మాట్లాడుతూ కొన్ని రష్యన్ పదాలు పలికారు. ప్రధానమంత్రి గారిని ఢిల్లీలో శ్రీ పవన్ కళ్యాణ్ , శ్రీమతి అన్నా కొణిదెల సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఈ సందర్భంగా తాను రూపొందించిన హ్యాండ్ మేడ్ వెల్కమ్, థాంక్యూ కార్డులను శ్రీ మోదీ గారికి అందించారు. మార్క్ శంకర్ ను దగ్గరకు తీసుకొని 'నీ గురించి మేమందరం ఎంతో కంగారుపడ్డాము. అగ్ని ప్రమాదంలో చిక్కుకొని సింగపూర్ లో నువ్వు ఎలా ఉన్నావో అని మేమంతా ఆందోళనపడి, నీ గురించే ఆలోచించేలా చేశావు కదరా బాబూ' అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. కఠినమైన హిందీ నేర్చుకోవడం మామూలు విషయం కాదు అకీరా నందన్ తో మాట్లాడుతూ ఏం చేస్తున్నావు అని అడిగారు. ప్రస్తుతం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొంటున్నాను, అలాగే స్పోర్ట్స్ షూటింగ్ శిక్షణ పొందుతున్నాను అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి వైపు చూస్తూ ఇంట్లో ఒక మార్షల్ ఆర్ట్స్ స్టార్ ఉన్నారు... నువ్వూ అటు వైపే వెళ్తున్నావా అని చమత్కరించారు. ఈ సందర్భంగా– ప్రఖ్యాత హిందీ కవి రాంధారీ సింగ్ దినకర్ జీ కవితను వినిపించి, అందుకు సంబంధించి వివరాలను అకీరా నందన్ వినిపించారు. ఆ కవితకు ముగ్ధుడైన శ్రీ మోదీ రాంధారీ సింగ్ దినకర్ జీ ఎంతో కఠినమైన హిందీ భాషను రాశారు.. కఠినమైన హిందీ నేర్చుకోవడం మామూలు విషయం కాదు అని చెప్పి అభినందించారు. ఆద్య కొణిదెల ఏమి చదువుతున్నారో అడి ఈ సందర్భంగా ఆద్య -- తన అమ్మమ్మ



గారి వైపు గుజరాతీ మూలాలు ఉన్నాయని చెప్పారు. ఆద్యతో కూడా శ్రీ మోదీ హిందీలో మాట్లాడారు. చిన్న కుమార్తె పలీనా అంజని ఇంగ్లీష్ లో మాట్లాడారు. హిందీ వచ్చా అని శ్రీ మోదీ అడిగారు. తనకు హిందీ రాదు అని పలీనా తెలిపారు. ఈ సందర్భంగా పలీనా, శ్రీమతి అన్నా కొణిదెల గారితో మాట్లాడుతూ మళ్ళీ కలిసేటప్పటికి హిందీలో మాట్లాడాలి అని సరదాగా చెప్పారు. సుమారు 20 నిమిషాలపాటు శ్రీ నరేంద్ర మోదీ శ్రీ పవన్ కళ్యాణ్ తోఉన్నారు. అనంతరం శ్రీ మోదీ గారికి శ్రీ పవన్ కళ్యాణ్ గారి కుటుంబం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసింది. మీరు మా ఇంటికి వచ్చి చూపించిన అప్యాయతను, ప్రేమపూర్వక సంభాషణలను ఎప్పటికీ మరచిపోలేము' అని ఇంటిల్లిపాదీ శ్రీ మోదీ గారికి చెప్పారు.

## నా పొలానికి దారిని చూపించండి మహాప్రభు

వార్డ్ మెంబర్ బ్రహ్మయ్య



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మే 11** బ్రహ్మంగారి మఠం మండలం సోమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఐదవ వార్డు మాజీ సభ్యుడు కొత్తూరు గ్రామానికి చెందిన వజ్రాల బ్రహ్మయ్య సోమవారం బ్రహ్మంగారిమఠం తాహసిల్దార్ ఆఫీస్ దగ్గర న్యాయం కోసం అర్ధనగ్నం గా మెడలో బోర్డ్ వేసుకొని నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు అధికారుల సమన్వయంతో పరిష్కారాలు చూపుతుంటే అధికారులు ప్రజాఅవసరాల మేరకు పంట పొలాల వద్దకు రైతులు వెళ్లేందుకు దారి లేక నానా ఇబ్బందులు పడుతున్నామని రెవిన్యూ అధికారులకు ఎన్నో మార్లు వినతి పత్రాల ద్వారా విన్నవించుకున్న ఫలితం లేదని వాపోయాడు. ప్రజా పరిష్కార వేదిక ద్వారా అధికారులకు తెలియజేసిన రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉన్న పంట పొలాల వద్దకు వెళ్లేందుకు దారి చూపమని అడిగినా కూడా ఏ రెవెన్యూ అధికారి స్పందించలేదని కూటమి ప్రభుత్వంలో భాగమైన కూడా ఇలా అర్ధనగ్న ప్రదర్శన చేయడం నాకు కూడా సిగ్గుగా ఉందన్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఉన్న అధికారులను ప్రక్షాళన చేయకపోతే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి మండల అధికారుల పనితీరుపై నివేదికను తెప్పించుకొని అధికారుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని రెండు చేతులు జోడించి నమస్కరించి వేడుకుంటాను అనీ అన్నారు.

## క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేసిన

– సీనియర్ క్రీడాకారుడు హరి ప్రసాద్



**ఆళ్లగడ్డ :మే=11 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డియస్ ఎ వారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ వారు వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఫుట్బాల్, క్రికెట్, 6 సంవత్సరాల పిల్లల నుండి 14 సంవత్సరాల పిల్లలను బావి భారత క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడమైనది , ఈ శిక్షణా శిబిరంలో ఆళ్లగడ్డ ఆర్ఆర్ అకాడమీ లో శిక్షణ తీసుకుంటున్న టువంటి 28 మంది క్రీడాకారులకు సీనియర్ క్రీడాకారుడు శ్రీ హరి ప్రసాద్ కోడిగుడ్డు మరియు అరటిపండు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ నేను కూడా గతంలో యూనివర్సిటీ స్థాయి ఆటల పోటీలలో యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించడం జరిగినది అని క్రీడాకారులకు బాల్య దశలో పౌష్టికాహారం చాలా అవసరమని తన వంతుగా క్రీడాకారులకుపౌష్టికాహారాన్ని అందజేశామన్నారు .ఈ అవకాశం కల్పించిన శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బారాయుడును ప్రత్యేకంగా అభినందించారు కోచ్ సుబ్బారాయుడు గారు మాట్లాడుతూ , జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారు సమ్మర్ క్యాంపు లో భాగంగా తమకు అవకాశం కల్పించినందుకు జిల్లా క్రీడల అధికారి ఎం ఎస్ ఎన్ రాజు గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆళ్లగడ్డ నుండి భవిష్యత్తులో క్రీడారంగంలో ఇంకా మంచి ఫలితాలను తీసుకువచ్చే శక్తివంచా లేకుండా కృషి చేస్తామన్నారు ఆళ్లగడ్డలో క్రీడల అభివృద్ధికి దీనికి ప్రధాన కారణం ఆర్ఆర్ అకాడమీ నిర్వాహకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎస్ వి ఎన్ హరిప్రసాద్ రెడ్డి డాక్టర్ ఏవిరామసుబ్రహ్మణ్యం టి వినోద్ భువన శేఖర్ అనుక్షణం ప్రవేశిస్తున్నారు అని కోజి సుబ్బరాయుడు తెలిపారు.

## సి కెదిన్నె మండలలో రైతులకు జిలుగ విత్తనాల పంపిణీ

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మే 11** చింతకొమ్మ దిన్నె మండలలో రైతులకు జిలుగ విత్తనాల పంపిణీ పచ్చిరొట్టె ఎరువుల పెంపకంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ 35 క్వింటాళ్ల జిలుగ విత్తనాలను మంజూరు చేసింది. నేల సారాన్ని పెంచుకోవాలనుకునే రైతులు ఈ రాయితీని వినియోగించుకోవచ్చు. ధర వివరాలు పూర్తి ధర: రూ. 1,600 (10 కిలోల బస్తా) రైతు చెల్లించాల్సిన వాటా: రూ. 800 మాత్రమే (50% రాయితీ) ఎకరాల వారీగా కోటా (గరిష్టంగా 5 బస్తాలు) భూమి విస్తీర్ణం విత్తన బస్తాల సంఖ్య

1 ఎకరం 1 బస్తా
2 ఎకరాలు 2 బస్తాలు
3 ఎకరాలు 3 బస్తాలు
4 ఎకరాలు 4 బస్తాలు
5 ఎకరాలు (గరిష్టం) 5 బస్తాలునమోదుకు కావాల్సిన పత్రాలు

ఆసక్తి గల రైతులు వెంటనే తమ పరిధిలోని రైతు సేవా కేంద్రానికి (=దీఖ) వెళ్లి

**ఈ క్రింది వాటితో నమోదు చేసుకోవాలి:**

ఆధార్ కార్డు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ ముఖ్య గమనిక: విత్తనాలు పరిమితంగా ఉన్నందున త్వరగా నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఇట్లు, మండల వ్యవసాయ అధికారి, చింతకొమ్మదిన్నె మండలం.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కాకినాడ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం



**కాకినాడ జిల్లా మే 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కాకినాడ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 22 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్-1, ట్రాఫిక్-2 పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో పట్టుబడిన వారిని కాకినాడ 3వ స్పెషల్ జ్యుడీషియల్ ×× క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి చింతా నాగేంద్రరావు 6 మందికి జైలు శిక్ష విధించారు.ఇందులో మూడు కేసుల్లో మూడు రోజుల చొప్పున,ఒక కేసులో రెండు రోజులు,మరో రెండు కేసుల్లో ఒక్క రోజు చొప్పున జైలు శిక్ష ఖరారు చేశారు.మిగిలిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1.60 లక్షల జరిమానా విధించారు.ట్రాఫిక్-1 పరిధిలో 10 కేసులు, ట్రాఫిక్-2 పరిధిలో 12 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లకు ఫలించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**జి.కొండూరు :(మే 11,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు)** ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోళు నిమిత్తం మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కృషి ఫలిస్తోంది.ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయాలని రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ సతీష్ ని తెలుగుదేశం నాయకులు సోమవారం కలిశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన రేపు సాయంత్రంలోగా 50 వేలకు పైగా బ్యాగులను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను ముమ్మరం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ...ఈ రబీ సీజన్లో తర్వాత రైతులందరూ ఏకకాలంలో వరి కోత యంత్రాలు ఏర్పాటు చేసుకుని ధాన్యం కోతలు కోయడంతో ఒక్కసారిగా ధాన్యం అంతా రోడ్లపైకి చేరి అమ్మకానికి వచ్చిందన్నారు.ఒకేసారి ధాన్యం టన్నుల కొద్దీ దిగుబడి కావడంతో రవాణాకు ఇబ్బందులు కలిగాయని అన్నారు.ఇదే సమయంలో ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం కారణంగా ఇంధన కొరత ఏర్పడి ఈలోపే డీజిల్ కొరత వల్ల రవాణా వ్యవస్థ స్తంభించి లారీలకు తాత్కాలికంగా కొరత ఏర్పడిందన్నారు. దీనివల్ల ధాన్యం రవాణాలో మరింత జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇబ్బందులు అధిగమించేందుకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అవిరళ కృషి చేశారన్నారు.ఇంతలోనే వాతావరణ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఆకాల వర్షాల కారణంగా రైతులు పండించిన ధాన్యం తడిచిపోయిందన్నారు.రైతులెవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని దీనిపై ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారు స్పష్టమైన హామీని రైతులకు ఇచ్చారని, తడిసిన ధాన్యాన్ని కచ్చితంగా కొనుగోలు చేసేందుకు జిల్లా అధికారులు కూడా మాట ఇచ్చారని అన్నారు.గత ఏడాది ఇదే రబీ సీజన్లో 10.05.2025 నాటికి రెడ్డిగూడెం మండలంలో కేవలం 1315.720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తే,ఇప్పుడు 10.05.2026 నాటికి 2281.200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని స్పష్టం చేశారు.రైతులు మధ్య అపోహలు సృష్టించి కొందరు కావాలని కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.ఇటువంటి తప్పుడు ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# తాడివలస లో ఘనంగా విద్యార్థులకు ప్రతిభా రత్నాల అభినందన వేడుకల





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్** ఇటీవల విడుదలైన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో పొందూరు మండలం తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యారులు తమ ప్రతిభ కనబరిచారు. దీంతో 550 మార్కులు పైన సాధించిన 9 మంది విద్యార్థులు తాడివలస ప్రజా కళావేదిక వద్ద ప్రతిభా రత్నాల అభినందన వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు , విశ్రాంత ఉపాధ్యాయులు , గ్రామ పెద్దలు , యువకులు విద్యార్థులను , వారి తల్లిదండ్రులను ఘన రీతిన అభినందిస్తూ సత్కరించారు. అదేవిధంగా స్థానిక హాస్టల్ వార్డెన్ పి యతిరాజులు ప్రథమ , ద్వితీయ స్థానంలో నిలిచిన హాస్టల్ విద్యార్థులను అదే వేదికపైన సత్కరించారు. వీటితోపాటు ఉపాధ్యాయులు సీపాన భాస్కర రావు 9 మంది విద్యార్థులకు ఎగ్జిక్యూటివ్ ఫైల్స్ ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల లో ఉన్న సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు.పిల్లల వలస ఉన్నత పాఠశాలప్రధా నోపా ధ్యాయులు గొల్లవాడు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి, సమగ్ర మూర్తిమత్వానికి ప్రభుత్వ పాఠశాలల విద్య ఎంతగానో దోహదం చేస్తుందని తెలియజేశారు.స్థానిక విశ్రాంత ఉపాధ్యాయులు టి.విభీషణ రావు ప్రసంగిస్తూ విద్యార్థులకు చక్కని జీవన నైపుణ్యాలు, సృజనాత్మక విలువలు ప్రభుత్వ పాఠశాల లో నేర్పించడం జరుగుతుందన్నారు.స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుగుబెల్లి గోపాలరావు మాట్లాడుతూ శత శాతం ఉత్తీర్ణత సాధించడం లో ఉపాధ్యాయులంతా సమష్టి గా పనిచేయడం విద్యార్థులకు ఎప్పటికప్పుడు తర్ఫీదు ఇవ్వడం తల్లిదండ్రులు విద్యార్థులు సహకరించడం వలన సాధ్య పడిందని , పాఠశాల ప్రగతి లో గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు సహాయం మరువలేనిదని తెలిపారు.పాఠశాల విద్యార్థులు టి ఉస్వీస్ , బి ఐశ్వర్య లు మాట్లాడుతూ వంద శాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు చేసిన కృషి అనుసరించిన ప్రణాళిక లను ప్రభుత్వ పాఠశాల ల గొప్పతనాన్ని గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో విద్యా కమిటీ ఛైర్పర్సన్ తమ్మినైన అమ్మాజమ్మ ,వైస్ చైర్మన్ తమ్మినైన అమ్మినాయుడు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ తమ్మినైన ప్రసాద రావు, విశ్రాంత ఉపాధ్యాయులు యం.అనంత భట్లు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళల పై జరుగుతున్న మోసాలపట్ల అప్రమత్తం గా ఉండాలి





ఏ యస్ పి హేమంత్.

**చింతూరు,మే 11 ప్రజాజ్యోతి** మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని , భద్రత గూర్చి అవగాహన సదస్సును ఏ ఎస్ పి హేమంత్ నిర్వహించారు. పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . సోమవారం కుయి గూరు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను ఎవరైనా ఇవ్టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేస్తామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగే యువతను ఉద్దేశించి అవగాహన కల్పించారు. గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు 112, శక్తి యాప్ ద్వారా వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, కుయిగూరు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారవేప చెట్ల నరికివేత

**వేలేరుపాడు :11 వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** మొక్కలను పెద్ద ఎత్తున పెంచాలని, వనాలే మానవుని మనుగడకు ఆధారాలని ప్రభుత్వాలు నిత్యం ఏదో ఒక రూపంలో ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఉంటాయి , ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనం - మనం అంటూ ప్రతి ఏడాది కోట్లు ఖర్చు పెట్టి మరీ చేస్తుంటుంది, ఇలాంటి కార్యక్రమాలన్నింటికి తూట్లు పడుతున్నాయి అంటే అవుననే చెప్పవచ్చు, వివరాల్లోకి వెళ్తే కుకునూరు రేంజ్ పరిధిలోని వేలేరుపాడు మండలం గుండంబోరు బీట్ లో పెద్ద ఎత్తున ఎంతో విలువైన సుమారు ఆరు నారవేప చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి సొమ్ము చేసుకునే పనిలో ఉన్నారు అని విశ్వసనీయ వర్గాల సమాచారం,ఈ యొక్క నారవేప చెట్లను ఎక్కువగా దేవాలయాలలో ధ్వజ స్తంబాలుగా వాడుతూ ఉంటారు, ఈ యొక్క నారవేప చెట్లకు బయట విపరీతమైన గిరాకి ఉండటంతో ఈ యొక్క చెట్లను ఏదొక రకంగా సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు, ఇంత జరుగుతున్నా సంబంధిత



అధికారులు పట్టించుకుంటున్నారో లేదో తెలియని పరిస్థితి, క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువయ్యిందా, లేక ఇంకా ఏదైనా మతలబు దాగి ఉందో తెలియాల్సి ఉంది.

## గన్నేరుకోయలపాడులో వైభవంగా శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాలు


**నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా వేడుకలు**



**ఎటపాక, మే 11 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నేరుకోయలపాడు గ్రామంలో శ్రీ సమ్మక్క--సారలమ్మ తల్లుల జాతర మహోత్సవాలు నేటి నుండి (మంగళవారం) అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. మండల పరిధిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ జాతరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మే 12 నుంచి మే 14 వరకు మూడు రోజుల పాటు జాతర మహోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. మే 12 (మంగళవారం) ఉదయం గంగా స్నానం కార్యక్రమంతో జాతర ప్రారంభమవుతుంది.అనంతరం రాత్రి వేళ మండెము వెలిగించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. మే 13 (బుధవారం) పుట్టమట్టిని తీసుకువచ్చి వనదేవతలను గద్దె వద్దకు చేర్చే ఘట్టం ఘనంగా జరుగుతుంది. మే 14 (గురువారం) జాతరలో ప్రధాన ఘట్టమైన శ్రీ సమ్మక్క -- పగిడిద్దరాజుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. జాతర సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ మహోత్సవాలను దిగ్విజయం చేసేందుకు దేవరబాల మడిపల్లి రాణి, పగిడిద్దరాజు నాగ రత్నం, గురువు రాజీ నాయక్, పూజారి ఎం. శంకరయ్య తదితరులు పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## నమ్మిన మనిషి కోసం...

### రాజమండ్రి చేరిన ఎమ్మెల్యే



**బాపట్ల మే 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాజకీయాల్లో పదవులు, బాధ్యతలు ఎంత ముఖ్యమైనవో, తనతో నడిచే మనుషులు అంతకంటే ముఖ్యమని మరోసారి చాటిచెప్పారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. తన వ్యక్తిగత కార్యదర్శిగా ఎన్నో ఏళ్లుగా నమ్మకంగా సేవలందిస్తున్న అల్లూరి బాల వెంకట నాగ సత్య సురేష్ వర్మ వివాహ వేడుకకు ప్రత్యేకంగా కుటుంబ సమేతంగా హాజరై తన ఆత్మీయతను చాటుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలోని ఆగర్రు గ్రామానికి చెందిన అల్లూరి సూర్యనారాయణ రాజు, సత్య ప్రభావతి దంపతుల పెద్ద కుమారుడు సురేష్ వర్మ వివాహం రాజమండ్రి రూరల్ పరిధిలోని కోవ్వూరు లిటరరీ క్లబ్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.నిత్యం ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలతో బిజీగా ఉండే ఎమ్మెల్యే, బాపట్ల నుండి రాజమండ్రి వరకు ప్రయాణించి వివాహానికి హాజరుకావడం అక్కడి వారిని ఆకట్టుకుంది. వధూవరులు సురేష్ వర్మ, ప్రవళికలను ఆశీర్వదిస్తూ వారి వైవాహిక జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన సిబ్బందిని కుటుంబ సభ్యుల్లా చూసుకునే తీరు అందరినీ ఆకట్టుకుంది. పని చేసే వారిని గుర్తుంచుకుని వారి ఆనందాల్లో భాగస్వామ్యం కావడం నరేంద్ర వర్మ రాజు ప్రత్యేకత అని పలువురు అభిప్రాయపడ్డారు.సురేష్ వర్మ వినయం, కష్టపడే స్వభావం, ఎమ్మెల్యేపై ఉన్న విధేయతతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని సన్నిహితులు పేర్కొన్నారు. నాయకత్వం అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు. అనుబంధాలను నిలబెట్టుకోవడం కూడా అనే సందేశాన్ని ఈ సంఘటన మరోసారి తెలియజేసింది.

## ఆల్ ఇండియా సమ్మె సందర్భంగా చాగలమర్రిలో మెడికల్ షాపులు బంద్ ..........

**అఖిల భారత కెమిస్టుల సమాఖ్య సమ్మెకు పిలుపునిచ్చిన చాగలమర్రి మెడికల్ అసోసియేషన్ సభ్యులు...........**







**చాగలమర్రి , మే 11 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణంలో మే 20వ తేదీ అఖిల భారత కెమిస్టుల సమాఖ్య ఆల్ ఇండియా సమ్మె సందర్భంగా చాగలమర్రి పట్టణములో పలు మెడికల్ షాపులు బంద్ లో ఉంటాయని నిర్వాహకులు తెలియజేశారు.సోమవారం పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ తరుపున మెడికల్ షాపుల వద్దకు వెళ్లి సమ్మెకు పిలునిచ్చారు.ఈ సమ్మెకు అపోలో ఫార్మసీ , మెడ్ ప్లస్ షాపు వాళ్లు కూడా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రామకృష్ణ మెడికల్ స్టోర్ అధినేత తోమంద్రు నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఫోన్ చేస్తే అత్యవసర మందులు మాత్రమే ఇవ్వబడును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపు నిర్వాహకులు తోమంద్రు నాగేంద్ర కుమార్ , బడిగెంచల రఘురామ్ , మల్లెం మురళి కృష్ణ ,వెంకటరమణ, సురేంద్ర , షేక్ మహబూబ్ హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో మార్మోగిన హనుమాన్ నామస్మరణ

**మిన్నంటిన ఆధ్యాత్మిక చైతన్యం!**
**వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం**
**భక్తజన సంద్రమైన గుండాల..**
**వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమం**





**ఎటపాక, మే 11 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు పోటెత్తారు. భద్రాచలం క్షేత్రానికి చెందిన ప్రముఖ అర్చకులు కేవీ సుబ్రమణ్య శర్మ, శ్రీరామ్ విశ్వదేవ్ శర్మల పర్యవేక్షణలో వేదమంత్రోచ్చారణల నడుమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విగ్రహ దాతలు, ఆలయ కమిటీ ధర్మకర్త అధ్యక్షులు ఎడ్ల చక్రవర్తి - నాగముత్యావాణి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అభిషేకం, మరియు హోమం వంటి ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నిర్ణయించిన శుభ ముహూర్తంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా పూర్తి చేశారు. ఈ పుణ్యకార్యాన్ని దర్శించుకునేందుకు గుండాల గ్రామంతో పాటు తోటపల్లి, నెల్లిపాక, గన్నవరం ,పురుషోత్తపట్నం తదితర పరిసర గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామంలో ఎటుచూసినా 'జై హనుమాన్' నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి సభ్యులు, ఆలయ కమిటీ ధర్మకర్త మరియు అధ్యక్షులు ఎడ్ల చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి ఏసుపాక రాంబాబు, గౌరవ అధ్యక్షులు రావి మాధవరావు. కమిటీ సభ్యులు.సహాయ కార్యదర్శి నడిపింటి రవి, గౌరవ సలహాదారులు మామిడి రవి, కోశాధికారి యడ్ల రామ్ సతీష్ కుమార్, కార్యదర్శి నేత్రబోయిన సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి జెట్టి కృష్ణ. ఇతర సభ్యులు.ఎడ్ల బాలాజీ, మామిడి పుల్లారావు, యడ్ల స్వరూప, మారం సంపత్, మాదాసు వెంకన్న, మాచిన రామారావు, మాచిన రమణయ్య, మామిడి నాగయ్య, గోడపర్తి వీరప్రతాప్, మాదినేని మనోజ్, పల్లెల లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పొల్లూరులో ఘనంగా శ్రీ సాయిబాబా 33వ వార్షికోత్సవం

**600 మందికి అన్నదానం -- 80 మందికి దుప్పట్ల పంపిణీ**
**ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ రాజారావు దంపతుల చేతుల మీదుగా సేవా కార్యక్రమాలు**

**మోతుగూడెం, మే 11 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పొల్లూరు గ్రామంలో శ్రీ సాయిబాబా వారి 33వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా తెల్లవారుజాము నుంచే అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ ఆధ్వర్యంలో శ్రీ సాయిబాబా వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 600 మంది భక్తులకు ప్రసాద భోజనాలు వడ్డించారు. అలాగే దేవస్థానం తరపున సుమారు 80 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలకు అవసరమైన ఖర్చును దాత ఎం. శివరామకృష్ణ భరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ రాజారావు దంపతులు లబ్ధిదారులకు తమ చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. వారి సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ చెన్నకామేశ్వరరావు, డీఈటీ వరప్రసాద్, ఎస్ఏఓ వరప్రసాద్, ఇతర ఏపీ జెన్కో అధికారులు పాల్గొన్నారు. అలాగే శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు ఆర్. సతీష్ కుమార్, ఎం. శివరామకృష్ణ, పేపకాయల శ్రీను, ఎంఆర్వీ రమణ, పి. నాని, చి. రమేష్, మల్లికార్జున్, గోవిందరాజు, కామేష్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.ఎ శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థాన కమిటీ మరియు శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ



వార్షికోత్సవం భక్తి, సేవా కార్యక్రమాల సమ్మేళనంగా విజయవంతమైంది

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం తగదు

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పి ఆవేదన వ్యక్తం**

**బాపట్ల మే 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సమాజంలో తల్లిదండ్రుల పట్ల పెరుగుతున్న నిర్లక్ష్య ధోరణి ఆందోళన కలిగిస్తోందని, వృద్ధాప్యంలో వారిని పట్టించుకోకుండా వదిలేయడం మానవత్వానికే మచ్చ అని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 41 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆస్తి తగాదాలు, కుటుంబ విభేదాలు, భూ వివాదాలు, మహిళలపై వేధింపులు, ఆర్థిక మోసాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ శ్రద్ధగా పరిశీలించారు. ప్రతి బాధితుడి సమస్యను ఓపికగా విని సంబంధిత అధికారులకు తక్షణ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిశీలనలో ముఖ్యంగా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న కొన్ని ఘటనలు తనను కలచివేశాయని ఎస్పీ పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం జీవితాంతం శ్రమించి, సంపాదించిన ఆస్తులను సైతం వారికి అప్పగించిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఆదుకోవాల్సింది పోయి ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమన్నారు. ఆస్తులు తీసుకున్న తర్వాత కన్నవారినే వదిలేయడం సమాజం ఒప్పుకోని చర్య. తల్లిదండ్రులను రోడ్డున పడేయడం చట్టపరంగానే కాక నైతికంగానూ తప్పు. ఇలాంటి ఘటనలపై పోలీస్ శాఖ



కఠినంగా స్పందిస్తుంది అని ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా కుటుంబ వ్యవస్థను దెబ్బతీసే వేధింపులు, మహిళలపై మానసిక ఒత్తిళ్లు, అత్తింటి ఇబ్బందులు వంటి అంశాలపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి బాధితులకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖను నమ్మకంతో ఆశ్రయిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారంలో మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. బాధితులకు ఎల్లప్పుడూ పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొల్లూరు దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయానికి అఖండ దీపారాధన విరాళం

**రూ.22 వేల విలువైన దీపారాధన సమర్పించిన మైలవరపు కిరణ్ కుమార్--మౌనిక దంపతులు**

**మోతుగూడెం, మే 11 (ప్రజా జ్యోతి):** పొల్లూరు గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి మోతుగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి మైలవరపు దుర్గారావు కుమారుడు మైలవరపు కిరణ్ కుమార్, ఆయన సతీమణి మౌనిక దంపతులు భక్తిశ్రద్ధలతో అఖండ దీపారాధన సామగ్రిని సమర్పించారు. సుమారు రూ.22 వేల విలువైన అఖండ దీపారాధన సామగ్రిని ఆలయానికి అందజేయగా, దేవస్థాన అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి సన్నిధిలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు కిరణ్ కుమార్ దంపతుల సేవాభావాన్ని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి మరింత వేగంగా



కొనసాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఏలేశ్వరం 20వ వార్డులో ఘనంగా పిఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు



**కాకినాడ జిల్లా మే 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మున్సిపాలిటీ స్థానిక 20వ వార్డులో నిర్వహించిన పిఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతలు,రన్నర్స్ జట్లకు ఘనంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలేశ్వరం టౌన్ టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ మరియు మూది నారాయణస్వామి హాజరై క్రీడాకారులను అభినందించారు. టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్వారీ పేట కింగ్స్ జట్టుకు ట్రోఫీ అందజేయగా,రన్నర్స్‌గా నిలిచిన క్రేజీ బాయ్స్ జట్టును సన్మానించారు. అలాగే టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని,క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండగుండి నాగబాబు,రాయుడు చిన్నా , కోణాల వెంకటరమణ,జుత్తుల శ్రీను,ఎర్ర బాలకృష్ణ,శశి స్వామి, దండగల గంగరాజు,సామంతుల రాంబాబు,శంకాని బాబ్జి,మాస రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన కాల్వల్లో మళ్లీ జీవం

**జలధార జలహారతితో రైతుల్లో కొత్త ఆశలు**



**బాపట్ల మే 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎండలతో బీటలు వారిన భూములు. నీటి కోసం ఎదురుచూసిన రైతు కళ్లలో ఇప్పుడు కొత్త వెలుగు కనిపిస్తోంది. గ్రామీణ సాగునీటి వనరులను పునరుద్ధరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "జలధార జలహారతి" కార్యక్రమం బాపట్ల జిల్లాలో గ్రామాలకు కొత్త ఊపిరి పోస్తోంది. చెరువులు, పంట కాల్వలు, ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతుండటంతో ఎన్నాళ్లుగానో నిరుపయోగంగా ఉన్న నీటి మార్గాలు మళ్లీ వినియోగంలోకి వస్తున్నాయి. సాగునీటి సంఘాలు, గ్రామస్తులు, ఉపాధి హామీ కార్మికుల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ పనులు రైతుల్లో ఆశలు నింపుతున్నాయి. ప్రభుత్వం వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా వర్షపు నీటిని భద్రపరిచి భూగర్భ జలాలను పెంచే దిశగా చర్యలు చేపట్టింది. గ్రామాల వారీగా కాల్వలు, చెరువుల పరిస్థితిపై సర్వేలు నిర్వహించి మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టింది. వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసి ప్రతి నీటి బొట్టును సాగుకు ఉపయోగించాలనే దిశగా కసరత్తు జరుగుతోంది. పీవీ పాలెం మండలం కోడూరు గ్రామంలో జలధార జలహారతి పనులు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. గ్రామంలోని ఫీడర్ ఛానల్‌లో మట్టి పేరుకుపోవడంతో పాటు చిల్ల చెట్లు పెరిగి కాల్వ పూర్తిగా నిరుపయోగంగా మారింది. దీంతో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు పరిష్కారంగా కనిగంటి అంజయ్య పొలం నుండి మొవ్వ వీరయ్య పొలం వరకు సుమారు 1300 మీటర్ల మేర సామాజిక కాల్వ పునరుద్ధరణ పనులు చేపట్టారు. గ్రామస్తులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి గుణపాలు, చెలకపారలు పట్టి పనుల్లో పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా మారింది. ఉపాధి హామీ పథకం సహకారంతో పూడికతీత, చిల్లచెట్ల తొలగింపు వంటి పనులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. పనులు పూర్తయితే సుమారు 970 ఘనపు మీటర్ల మేర నీటి నిల్వ సామర్థ్యం పెరగనుంది. దాదాపు 20 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు సమీపంలోని 13 బోర్ బావులు రీఛార్జ్ అయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు భవిష్యత్తులో సాగునీటి ఇబ్బందులు తగ్గనున్నాయి. కాల్వలు మళ్లీ జీవం పొందుతున్నాయి. గ్రామానికి మేలు జరుగుతుందనే భావనతో మేమంతా పనుల్లో పాల్గొంటున్నాం. వర్షపు నీరు భూమిలోకి చేరితే రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుంది అని కోడూరు గ్రామానికి చెందిన నాగమణి తెలిపారు. జలధార జలహారతి కార్యక్రమంతో పాడుబడిన కాల్వలు మళ్లీ ప్రవహించే దిశగా అడుగులు పడుతుండటంతో రైతులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆధ్యాత్మిక అభివృద్ధికి బాటలు వేసిన అభివృద్ధి ప్రదాత ఎంజిఆర్.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం.నరేష్.పాతపట్నం**



నియోజకవర్గ ప్రజల ఆరాధ్య దైవం, ఉత్కలాంధ్రుల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి సీజీ ఎఫ్ నిధుల నుండి రూ.50 లక్షలు మంజూరు చేయించిన మన ప్రియతమ శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. అసెంబ్లీ సమావేశాల అనంతరం స్వయంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసి, ముఖ్యమంత్రి బినారా చంద్రబాబు నాయుడు బి చొరవతో నిధులు మంజూరయ్యేలా కృషి చేసిన ఎంజీ ఆర్ పట్టుదలకు ఇది నిదర్శనం. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడమే కాకుండా, పాతపట్నం ఆధ్యాత్మిక కీర్తి రాష్ట్రవ్యాప్తంగా మరింత వెలుగొందుతుంది. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపిస్తున్న మా ఎమ్మెల్యే ఎంజీ ఆర్ కి ధన్యవాదాలు.బి ఈ గొప్ప కార్యానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి పాతపట్నం నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. సైలాడ సతీష్ టీడీపీ టౌన్ ప్రెసిడెంట్. పాతపట్నం.

# కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం

**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి .ఎస్ .వి ప్రసాద్ అన్నవరంలో గ్రామీణ వైద్యుల వైద్య విజ్ఞాన సదస్సు**

**- మూత్రపిండాల వ్యాధులపై అవగాహన కల్పించిన నిపుణులు డాక్టర్ కార్తీక్ హరిన్**

**- భారీ సంఖ్యలో పాల్గొన్న బిహెచ్ఎంపిఎ సంఘ ప్రతినిధులు**

ప్రత్తిపాడు, అన్నవరం రాఘవేంద్ర వసతి కళ్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ బహుజన ఆరోగ్య నిర్వహణ వృత్తి నిపుణుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల జిల్లా స్థాయి సమావేశం, వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ కుసుమ బహుళ విభాగాల వైద్యశాల ప్రముఖ మూత్రపిండాల వ్యాధి నిపుణులు, స్వర్ణ పతక గ్రహీత డాక్టర్ కార్తీక్ హరిన్ మూత్రపిండాల వ్యాధులపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూత్రపిండాల సంబంధిత వ్యాధులు క్రమంగా పెరుగుతున్నాయని, వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి రోగులను కాపాడవచ్చని వివరించారు. వైద్య శాస్త్రంలో వస్తున్న నూతన మార్పులను గ్రామీణ వైద్యులు ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి వజ్రపు వినోద్ కుమార్, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్లాడి ఈశ్వరరావు, కోశాధికారి యండపల్లి నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శి ఇసరపు శివ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేపల్లి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు దివిలి దత్తుడు పాల్గొన్నారు. నర్సీపట్నం అధ్యక్షులు నిద్ర అచ్చియ్య నాయుడుతో పాటు వనజాదేవి, బమ్మిడి సురేష్, రాజాన రాజేష్, గ్రంథి వెంకట రమణ, ఎం.దాస్, ఎం. జయరాజ్, యాసరపు వెంకట్రావు, ఇందుగపల్లి సూరిబాబు, బి.రాజేష్, జిల్లా నలుమూలల నుండి సుమారు 200 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.




# గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో టెన్త్ టాపర్లకు ఘన సన్మానం,ప్రోత్సాహక బహుమతులు






**--ముఖ్య అతిధిగా జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ**

**--అంబటి బుజ్జి,వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీను సొంత నిధులతో సన్మానం..**

**కాకినాడ జిల్లా మే 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు ప్రభుత్వ హైస్కూల్లో పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు దాటిన విద్యార్థులకు యువ నాయకులు అంబటి బుజ్జి వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి రూ.3 వేలు విలువ చేసే ప్రోటీన్ ఫుడ్,కాలేజీ బ్యాగ్,భోజనం క్యారియర్,వాటర్ బాటిల్ తదితర బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు గోపిశెట్టి శ్రీను మాట్లాడుతూ వచ్చే ఏడాది పదో తరగతి ఫలితాల్లో 585 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.25 వేల ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ప్రత్తిపాడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ ప్రసాద్,జనసేన జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్,ప్రత్తిపాడు,కిర్లంపూడి మండలాల జనసేన అధ్యక్షులు రామకుర్తి కామేష్,గాబు సుభాష్, నాయకులు గంగిరెడ్ల మణికంఠ,పలివెల వెంకటేష్,పత్రి రమణ,గెడ్డం చంటి,ముత్యాల రాంబాబు,మాగాపు వీరబాబు,శీరం శ్రీను,కుప్పిన శ్రీను,అమరాది శివ,సిరిపురపు శ్రీను,అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఖ

# నేర నియంత్రణలో రాజీ లేదు

**యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**

**కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ దెబ్బతింటుంది**

**గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరిక**







**గుంటూరు మే 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా మరింత పటిష్టంగా అమలు చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలాంటి కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు కోల్పోవడంతో పాటు జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సోమవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పీ క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ సమన్స్ అమలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రౌడీషీటర్లపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైన చోట రౌడీషీట్లు ఓపెన్ చేసి చట్టపరమైన చర్యలు కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. టాప్-10 నేరస్తుల జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితుల కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కొత్తగా నమోదైన కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించిన ఎస్పీ, సాధారణ కేసులను 60 రోజుల్లోగా, గ్రేవ్ కేసులను 90 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చూడాలని సూచించారు. ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి, డ్రగ్స్ ముఠాలు పనిచేస్తున్నాయని, తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితమే ప్రమాదంలో పడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన యువతకు పోలీసులు కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తున్నారని, ఒక్క కేసు నమోదైనా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి రవాణా, పేకాట, అక్రమ మద్యం విక్రయాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల వినియోగం, బీట్ పోలీసింగ్, రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు భద్రత కల్పించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ పారదర్శకమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, సబ్ డివిజన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం మండలం

## ప్రజలందరికీ ముఖ్య గమనిక

**రామాపురం మే 11 ప్రజా జ్యోతి** రామాపురం పోలీస్ శాఖ తరపున ప్రజలందరికీ, ముఖ్యంగా భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, హోటల్ యజమానులు, లాడ్జ్ యజమానులు, నివాస గృహాల యజమానులు, వ్యాపార సంస్థల యజమానులు, ఇటుక బట్టీల యజమానులు, గోదాముల యజమానులు మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులను పనిలో ఉంచుకున్న వారందరికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా, మన రామాపురం మండలమునకు వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది కార్మికులు వచ్చి భవన నిర్మాణ పనులు, హోటళ్లలో సేవలు, ఇటుక బట్టీలలో పనులు, డ్రైవర్లుగా, గృహ సేవకులుగా, వాచ్‌మెన్లుగా, పరిశ్రమలలో మరియు ఇతర వృత్తులలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇట్టి ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల పూర్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ వద్ద నమోదు చేయించడం ప్రతి యజమాని, కాంట్రాక్టర్ మరియు బాధ్యులైన వ్యక్తుల చట్టబద్ధమైన బాధ్యతగా భావించవలెను. ఈ క్రమంలో ఎవరి వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారో, వారు తమ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని రెండు (2) లేదా మూడు (3) రోజులలోగా రామాపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి హాజరు పరచవలెను. అదేవిధంగా, ఆ కార్మికుల పూర్తి పేరు, తండ్రి పేరు, స్వస్థల చిరునామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, గతంలో పనిచేసిన ప్రదేశం, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం, యజమాని పేరు, కాంట్రాక్టర్ పేరు, ఫోటోలు మరియు ఇతర అవసరమైన వివరాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించవలెను. ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల పేరుతో వచ్చి అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడిన సందర్భాలుగమనించబడినందున, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ దృష్ట్యా ఈ నమోదు ప్రక్రియ తప్పనిసరి చేయబడినది. పోలీసు శాఖ తరచూ నిర్వహించే తనిఖీలలో భాగంగా ఇతర రాష్ట్రాల కార్మికులను ప్రశ్నించినప్పుడు, వారు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎవరి వద్ద నివసిస్తున్నారు, ఎవరి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు అనే వివరాలు వెల్లడించిన సందర్భంలో, ఆ కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్ రికార్డుల్లో లేనట్లయితే సంబంధిత యజమాని, కాంట్రాక్టర్ లేదా బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోబడును. కావున రామాపురం మండలం ప్రజలందరూ, ముఖ్యంగా యజమానులు మరియు కాంట్రాక్టర్లు, ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని వెంటనే పోలీసు శాఖకు సహకరించి, అవసరమైన వివరాలు సమర్పించి, పట్టణ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావలసిందిగా మనవి. ప్రజల సహకారమే పోలీస్ శాఖకు బలము. శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రామాపురం పోలీస్ స్టేషన్.

# ప్రియాన్ష్, శ్రేయాస్ అర్ధశతకాలు.. ఢిల్లీ ముందు భారీ లక్ష్యం..!




ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన పంజాబ్ కింగ్స్(ూబఅయిుఎ ఖఅఅస్త్రం) ధర్మశాలలో భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(56) విధ్వసంక ఆటతో రెచ్చిపోగా.. పవర్ ప్లేలో ఢిల్లీ బౌలర్లు నీరుగారిపోయారు. కూపర్ కొన్నొల్లీ(38) అండగా మిడిల్ ఓవర్లో శ్రేయాస్ అయ్యర్(59 నాటౌట్) దంచేశాడు. ఆఖర్లో మిచెల్ స్టార్క్(2-57) రెండు వికెట్లు తీసినా సూర్యాన్ష్ షెడ్గే(21 నాటౌట్) మెరుపులతో పంజాబ్ స్కోర్ రెండొందలు దాటింది. కానీ, చివరి ఓవర్లో ఎంగిడి ఏడు పరుగులే ఇవ్వగా పంజాబ్ 210కి పరిమితమైంది. హ్యాట్రిక్ ఓటముల నుంచి గెలుపు తోవ తొక్కాలనే కసితో పంజాబ్ ఓపెనర్లు ఆడారు. తొలి ఓవర్ నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడిన ప్రియాన్ష్ ఆర్య(56) ఎడాపెడా దంచేశాడు. అతడి ధాటికి పవర్ ప్లేలోనే స్కోర్ 70 దాటింది. ధాటిగా ఆడిన ప్రియాన్ష్ నబీ ఓవర్లో సింగిల్‌తో ఐదో ఆఫ్ సెంచరీ సాధించాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్(18)ను ముకేశ్ ఔట్ చేయడంతో తొలి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే ప్రియన్ష్‌ను ఔట్ చేసిన మధ్వా తివారీ(2-40) రెండో వికెట్ అందించాడు. ఓపెనర్లు వెనుదిరిగినా కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(59 నాటౌట్), కూపర్ కొన్నొల్లీ(38)లు దూకుడు కొనసాగించారు. వీరిద్దరి విధ్వంసంతో 16 ఓవర్లకే స్కోర్ 160 దాటింది. మధ్వా ఓవర్లో సిక్సర్‌తో అయ్యర్ అర్ధ శతకం సాధించాడు. కానీ, అదే ఓవర్లో రెండోసారి బంతిని స్టాండ్స్‌లోకి పంపబోయిన కొన్నొల్లీ నేరుగా మిల్లర్ చేతికి చిక్కాడు. తర్వాతి ఓవర్లో స్టార్క్ వరస బంతుల్లో స్టోయినిస్(1), శశాంక్ సింగ్(0)లను ఔట్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. అయితే.. సూర్యాన్ష్ షెడ్గే(21 నాటౌట్) సిక్సర్‌తో హ్యాట్రిక్‌ను అడ్డుకున్నాడు. ఎంగిడి చివరి ఓవర్లో 7 పరుగులే ఇవ్వడంతో 220 ప్లస్ కొట్టాలనుకున్న పంజాబ్ 210తోనే సరిపెట్టుకుంది.

# స్కాట్లాండ్ జట్టులో ఇంగ్లండ్ స్టార్.. అండర్-19 అమ్మాయిలకు తొలి అవకాశం..!

మహిళల టీ20 ప్రపంచకప్ కోసం స్కాట్లాండ్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. రెండోసారి మెగా టోర్నీకి అర్హత సాధించిన స్కాట్లాండ్‌కు క్యాథరీన్ బ్రౌసీ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. సోమవారం సెలెక్టర్లు ఎంపిక చేసిన 15 మందితో కూడిన పటిష్టమైన బృందంలో తొమ్మిదేళ్లుగా జాతీయ జట్టుకు ఆడని కిర్‌స్టిన్ గోర్డన్ కు చోటు దక్కింది. అండర్-19 టీ20 వరల్డ్‌కప్‌లో మెరిసిన పలువురికి మెగా టోర్నీకి తీసుకోవడం విశేషం. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గ్లోబల్ క్వాలిఫయర్‌లో సూపర్ సిక్స్ చేరడం ద్వారా రెండోసారి టోర్నీకి అర్హత సాధించింది స్కాట్లాండ్. ఈ మెగా ఈవెంట్‌లో సత్తా చాటాలనే ఉద్దేశంతో సీనియర్లు, జూనియర్లకు ప్రాధాన్యమిచ్చారు సెలెక్టర్లు. ముఖ్యంగా 2018లో ఇంగ్లండ్‌కు ఆడిన కిర్‌స్టీ గోర్డన్ ఈసారి సొంతదేశం జెర్సీతో మెగా టోర్నీలో పాల్గొననుంది. 2017 తర్వాత కిర్‌స్టిన్ స్కాట్లాండ్‌కు ఆడడం ఇదే తొలిసారి. అలానే.. నిరుడు అండర్-19 టీ20 వరల్డ్‌కప్‌లో రాణించిన బౌలర్ గాబ్రియెల్లా ఫొంటెన్లా, వికెట్ కీపర్ బ్యాటర్ పిప్పా స్ప్రౌల్, అన్‌క్యాప్డ్ బౌలర్ మైసీ మసీరాలు తొలిసారి సీనియర్ టీమ్‌కు ఎంపికయ్యారు. 'ప్రపంచకప్ కోసం పదిహేను మందిని ఎంపిక చేయడం చాలా కష్టంగా అనిపించింది. చాలామంది ప్రతిభావంతులు ఉండడమే అందుకు కారణం. గతకొన్నేళ్లుగా స్కాట్లాండ్‌లో మహిళల క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణకు ఇది నిదర్శనం. మెగా టోర్నీ కోసం అన్ని విభాగాల్లో సమతూకంతో కూడిన బృందాన్ని ఎంపిక చేశాం. ఈ స్క్వాడ్ కచ్చితంగా ప్రపంచకప్‌లో విజయవంతం అవుతుదనే నమ్మకముంది. స్క్వాడ్‌లో కిర్‌స్టీ గోర్డన్ వంటి ప్రపంచస్థాయి క్రికెటర్లు ఉన్నారు. గోర్డన్ రాకను మేము స్వాగతిస్తున్నాం. స్కాట్లాండ్ క్రికెట్ ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఆమె తోడ్పడుతుందనే నమ్మకముంది. ఆమెతో కలిసి పనిచేసేందుకు.. తన నైపుణ్యాలను మరింత సానబెట్టేందుకు ఎదురు చూస్తున్నా' అని వల్లసీ పేర్కొంది. ప్రపంచకప్ కంటే ముందు బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో ముక్కోణపు సిరీస్ ఆడనుంది. స్కాట్లాండ్ వరల్డ్‌కప్ స్క్వాడ్ : క్యాథరీన్ బ్రౌసీ(కెప్టెన్), చోలె అబెల్, ఒలివియా బెల్, సారాయ్ బ్రైసీ, డార్సీ కార్టర్, ప్రియాంజ్ ఛటర్జీ, గాబ్రియెల్లా ఫొంటెన్లా, క్యాథరిన్ ఫ్రేజర్, కిర్‌స్టీ గోర్డన్, ఐల్సా లిస్టర్, మైసీ మసేరియా, అబతాహ మక్సూద్, మేగన్ మెక్‌కొల్ , రాచెల్ స్లేటర్, పిప్పా స్ప్రౌల్. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12 నుంచి పొట్టిప్రపంచకప్ మొదలవ్వనుంది. గ్రూప్ దశలో స్కాట్లాండ్ ఐదు మ్యాచ్‌లు ఆడనుంది.

# మాదకద్రవ్యాలకు చెక్ పెట్టాలని కార్మికులకు పిలుపు







**మదనపల్లె మే 11 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో మదనపల్లిలోని రైజ్డ్ ఆన్ డెనిమి ఇండియా యూనిట్టు 2 లో లి డ్రగ్స్ వద్దు బ్రోలి " పేరుతో ప్రత్యేక డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వర్కర్లకు డ్రగ్స్, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా మరియు సమాజంపై కలిగే తీవ్ర దుష్పరిణామాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు మరియు నేరాలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్-- 1985 ప్రకారం డ్రగ్స్ తయారీ, రవాణా, నిల్వ, విక్రయం మరియు వినియోగం వంటి నేరాలకు కఠిన శిక్షలు మరియు భారీ జరిమానాలు ఉంటాయని తెలియజేశారు.నార్కో టెర్రిసామ్ గురించి వివరించుతూ, డ్రగ్స్ అక్రమ వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బును ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించడం దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు అని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్-- 1972 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా, అన్నమయ్య జిల్లా వాట్సాప్ నెంబర్ -- 8688830014 కు ఫోటోలు,వీడియోలు లేదా సమాచారం పంపించి పోలీసులకు సహకరించాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఈగల్ అధికారిక సోషల్ మీడియా ప్లాట్ఫారం గురించి తెలియజేసి లైక్ షేర్ ,సబ్స్క్రైబ్ చేయించాలని కోరారు

# అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు.









**వనపర్తి :** తేమ పేరిట జలగలలాగ రైతులను దోచుకుంటున్న మిల్లర్లు,అధికారులు. ధాన్యం కొనుగోలు ప్రకటనలకే పరిమితం. వరి,మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మెరుపు ధర్నా. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వరి,మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొనుగోలు కేంద్రాలు తాళ్ళ చెరువు,చినగుంటపల్లి,గోపాల్ పేట మరియు వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి రైతుల గోడు విని మార్కెట్ యార్డులో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నెలల తరబడి వేచి చూస్తున్న రైతులను ముప్పతిప్పలు పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని దుయ్యబట్టారు. ప్రతిగింజ కొంటాం అన్న మంత్రుల,అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితం అయ్యినాయని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకున్న,కరెంటు కోతలు ఉన్నా, సాగునీరు ఇవ్వకున్నా అష్టకష్టాలు పడి పండించిన వరి మొక్కజొన్న ధాన్యములను కొనకుండా రైతులను హరిగోసలు పెడుతున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్పోర్టు,హమాలీల కొరత,గన్ని బ్యాగుల కొరత తీర్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. యాసంగి పంటలో ఎటువంటి తరుగు ఉండదని తెలిసి కూడా క్వింటాలుకు 10కిలోల తరుగు తీస్తూ రైతులను జలగల లాగ మిల్లర్లు, అధికారులు కుమ్మకై దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం యాసంగిలో రైతులు 65లక్షల 45వేల ఎకరాలలో వరి సాగు చేశారని 1కోటి 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం ఉన్నప్పటికీ కేవలం 15,16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంటను 16లక్షల 46వేల ఎకరాల లో సాగు జరిగిందని వర్షాభావం వల్ల రైతులు మొక్కజొన్న పంటకు ప్రాధాన్యత ఇచ్చారని ఎక్కడ చూసినా మొక్కజొన్న కుప్పలు కుప్పలుగా రాశులు కనిపిస్తున్నాయని నేటికి ఒక్క క్వింటాలు మొక్కజొన్న కొనుగోలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కె.సి.ఆర్ హయాములో రైతులకు సకాలములో యూరియా ,కరెంట్,సాగునీరు అందించి మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు వైభోగంగా గ్రామాలలో బొడ్రాయి,పెద్దమ్మ పండుగలు నిర్వహించుకుని సౌభాగ్యంగా ఉన్నారని కొనియాడారు. కనీసం యూరియా అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌కు అగ్రస్థానం.. ప్రపంచకప్ బెర్తు ఖాయమైందిగా!




ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు అగ్రస్థానం కొల్లగొట్టింది. వార్షిక వన్డే ర్యాంకింగ్స్(ాణ× ుమఖఎ ఞఐఅనెఐఅస్త్రం)లో టీమిండియా అత్యధికంగా పాయింట్లతో మొదటి స్థానం దక్కించుకుంది. రేటింగ్ కొద్దిగా తగ్గినప్పటికీ 118 పాయింట్లతో శుభ్‌మన్ గిల్(ూష్ట్రబఎమ్ఖఅ +అశ్రీశ్రీ) సేనకు తొలి ర్యాంక్ సొంతమైంది. తద్వారా వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న వన్డే ప్రపంచకప్ పోటీలకు భారత్ నేరుగా అర్హత సాధించనుంది. వార్షిక వన్డే ర్యాంకింగ్స్ కోసం ఐసీసీ కీలక అంశాలపై దృష్టి సారించింది. నిరుడు మే నుంచి ఆడిన మ్యాచ్‌లకు వంద శాతం.. గత రెండు ఏళ్లలో సాధించిన విజయాలకు యాభై శాతం ప్రాధాన్యం ఇస్తూ ర్యాంకింగ్స్ ప్రకటించింది ఐసీసీ. ఐసీసీ పురుషుల వన్డే జట్టు ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానం సాధించింది. ఆ తర్వాత న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ఉన్నాయి అని ఐసీసీ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. గత రెండేళ్లలో వన్డే క్రికెట్‌లో అదరగొడుతున్న న్యూజిలాండ్(113 పాయింట్లు), ఆస్ట్రేలియా(109 పాయింట్లు) రెండు, మూడు ర్యాంకులో నిలిచాయి. దక్షిణాఫ్రికా జట్టు 102 పాయింట్లతో నాలుగులో.. పాకిస్థాన్ 98 పాయింట్లతో ఐదో ర్యాంక్ సాధించాయి. శ్రీలంక, అఫ్గనిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అయితే.. వీటిలో ఎనిమిది ర్యాంకులోని జట్లన్నీ నేరుగా వన్డే ప్రపంచకప్ పోటీలకు అర్హత సాధించనున్నాయి.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్:

### వనపర్తిలో ఎన్ ఎస్ యూ ఐ గర్జన!

**వనపర్తి :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో (ఖూఅూూ) కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ుఖఅఅ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎన్ ఎస్ యూ ఐ హెచ్చరించింది. బేటీ బచావో ? బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి.

**వనపర్తి :** పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ పరమైన అభివృద్ధి జరగడం శుభసూచకమని గ్రామాలోని అన్ని సంఘాలు బలోపేతం అయిన రోజున గ్రామం బలపడుతుందని ప్రతి ఒక్క సంఘం బలపడాలని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామాలలోని ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని అందుకు; తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి సేవా సమితి సభ్యులు నా మనసును తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపుల నిర్వహణ:

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా,వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి ఈ నెల 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఈరోజు నుండి 17 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన అదనపు ఎస్పీ ఎన్బి రత్నం


**మహబూబ్ నగర్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను అదనపు ఎస్పీ ఎన్బి రత్నం నేరుగా స్వీకరించి శ్రద్ధగా విన్నారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిశీలించిన అదనపు ఎస్పీ సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్బి రత్నం మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపేందుకు ఒక వేదికగా పనిచేస్తోంది. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నాము" అని పేర్కొన్నారు.

## ఔట్ సోర్స్ ఉద్యోగులకు ఎంపి ఈటల మద్దతు

**హైదరాబాద్ :** అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థిక శాఖ కిందకు వస్తారు. వీరి సమస్యలు అన్నీ నాకు అవగాహన ఉన్నాయి. ?మీరు పెట్టిన అన్ని డిమాండ్స్ కూడా అమలుచేయగలిగినవే. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దగ్గర 18% సర్వీస్ టాక్స్ వసూలు చేయడం దారుణం. ఇది న్యాయం కాదు. వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ప్రభుత్వమే దోపిడీ చేస్తే ఎలా అని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఎంపి సోమవారం నాడు తెలంగాణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేయేసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈటల మాట్ఆడుతూ ఈ ఉద్యోగులు ఇళ్లు కిరాయి, పిల్లల ఫీజులు, హాస్పిటల్ ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డబ్బులు ఇచ్చి ఉద్యోగాల్లో చేరుతున్నారు. మధ్యలో ఉన్న ఏజెన్సీలు వారికి ఇష్టం వచ్చినట్టు ఉద్యోగులను తొలగిస్తున్నారు. ?ఏజన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న. ఉద్యోగ భద్రత ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఇప్పుడున్న ఏజన్సీ వారు ప్రతి నెలా జీతం ఇవ్వాలి. పెద్దవాళ్లు ఎట్లన్నా బ్రతుకుతారు, వీరు ఎలా బ్రతకాలనే ఆలోచన చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. పీఎఫ్, ఈఎస్ఐ లు ఏజన్సీలు ఖచ్చితంగా కట్టాలి. లేకపోతే చర్యలు తీసుకోవాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి ?చనిపోతే కోటి రూపాయలు వచ్చేలా ఇన్స్యూరెన్స్ చేయించాలి. ?మానవత్వం లేకుండా లక్షల మంది కుటుంబాలతో చెలగాటమాడవద్దు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు లేకపోతే ఆఫీస్లు కూడా నడవవు. ?ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఇలాంటి వారి బ్రతుకులు మాత్రం మారడం లేదు. పాలకులు మానవత్వంతో స్పందించినప్పుడే ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మేము ఏ పార్టీలో ఉన్నా పేదల కోసం మాట్లాడతాము. మీ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాట కార్యాచరణ రూపొందించండి? నా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

## బండి భగిరథ్ ను అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నిరసన


**నాగర్ కర్నూలు :** బండి సంజయ్ కుమారుడు భగీరథపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే బండి సంజయ్ కొడుకును అరెస్ట్ చేయాలని నాగర్కర్నూల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.




# ముంబైలో గ్రాండ్‌గా ‘పెద్ది’ ట్రైలర్ లాంచ్..

## పాన్ ఇండియా మార్కెట్‌పై భారీ ఫోకస్!

టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న పెద్ది సినిమా ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్‌తో భారీ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ముంబైలో గ్రాండ్ ఈవెంట్ ద్వారా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసారు.మే 18న ముంబైలో జరగబోయే ఈవెంట్ ద్వారా ట్రైలర్ విడుదల చేస్తున్నట్టు అఫీషియల్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీ మార్కెట్‌పై కూడా భారీ స్థాయిలో ఫోకస్ పెట్టిన చిత్ర బృందం, ట్రైలర్ లాంచ్‌ను బాలీవుడ్ మీడియా సమక్షంలో నిర్వహించేందుకు సిద్ధమవడం చర్యనీయాంశం అయింది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు ముంబై ప్రధాన ప్రమోషనల్ హబ్‌గా మారిన నేపథ్యంలో ‘పెద్ది’ టీమ్ కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. ఈ ట్రైలర్ ఈవెంట్‌కు చిత్ర యూనిట్‌తో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్‌లో సినిమాపై బజ్ పెంచేందుకు ప్రత్యేకంగా మీడియా ఇంటరాక్షన్స్, ఫ్యాన్స్ ఈవెంట్స్ కూడా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సినిమాలో హీరో పాత్రను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని మాస్ అవతార్‌లో చూపించబోతున్నారనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి పెంచింది. గ్రామీణ నేపథ్యంతో పాటు భారీ యాక్షన్ ఎలిమెంట్స్, భావోద్వేగ కథాంశం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ కోసం ప్రత్యేకంగా హై వోల్టేజ్ యాక్షన్ షాట్స్, ఎమోషనల్ డైలాగ్స్‌ను కట్ చేస్తున్నారని సమాచారం. ముంబైలో ట్రైలర్ లాంచ్ నిర్వహించడం వెనుక మరో ముఖ్య కారణం హిందీ మార్కెట్‌లో భారీ ఓపెనింగ్స్ సాధించాలనే లక్ష్యమేనని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల దక్షిణాది సినిమాలకు ఉత్తరాదిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ భారీ ప్రమోషన్ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలో కూడా ‘పెద్ది’పై ఇప్పటికే భారీ చర్చ జరుగుతోంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి ముంబై వేదికగా జరగనున్న ‘పెద్ది’ ట్రైలర్ లాంచ్ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మరింత బలంగా నిలబెట్టే ఈవెంట్‌గా మారనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.






# ప్రియాంకా చోప్రా వారణాసి షూటింగ్ అప్‌డేట్..!

ఎస్ఎస్ రాజమౌళి –మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా ‘వారణాసి బయలుదేరుదాం’అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ఆరు నెలలు నరకం చూశా.. కంట్రోల్ చేసుకోలేక ఏడ్చేదాన్ని - కియారా అద్వానీ

తల్లి అయిన తర్వాత తన జీవితం పూర్తిగా మారిపోయింది అంటుంది బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. తాజాగా ఆమె ప్రముఖ పాడ్‌కాస్ట్ హోస్ట్ రాజ్ షమానికి ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భగా పోస్ట్‌పార్టమ్ (ప్రసవం తర్వాత తల్లి శరీరం, మానసిక స్థితిలో వచ్చే మార్పు) గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయింది. ‘పాప పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు నరకం చూశా. నాపై నాకే జాలి చూపించుకోవడం కష్టంగా అనిపించింది. చిన్న చిన్న విషయాలకే ఏడ్చేదాన్ని. నా భావోద్వేగాలను కంట్రోల్ చేసుకోలేకపోయేదాన్ని. నా మనసులోని భావాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, వాటికి ప్రాధాన్యత ఇవ్వడానికి సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఇంతకాలం కుటుంబం, పని, ఇతరుల గురించి మాత్రమే ఆలోచించిన నేను.. నా కోసం కూడా సమయం కేటాయించుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం మాతృత్వం నేర్పింది. ఈ కష్ట సమయంలో నా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా చాలా సపోర్ట్ చేశాడు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. ప్రతి రోజు రాత్రి నా దగ్గరకే వచ్చేవాడు. డ్రైవ్‌కి తీసుకెళ్లేవాడు. ఆ చిన్న డ్రైవ్స్ కూడా నాకు ఎంతో మానసిక ప్రశాంతతను కలిగించేవి’ అంటూ కియారా ఎమోషనల్ అయింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# రూ.25 లక్షల ఆఫర్.. ఫామ్‌హౌస్‌కు రమ్మన్నారు.. కానీ

బిగ్‌బాస్ షోతో ఫేమస్ అయిన టాలీవుడ్ బ్యూటీ కిర్రాక్ సీత. బిగ్‌బాస్ సీజన్-8 కంటెస్టెంట్‌గా అభిమానులను మెప్పించింది. మొదట యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించిన సీత 7 ఆర్ట్స్ సరయుతో కలిసి చాలా వీడియోలు చేసింది. అంతే కాకుండా బేబీ మూవీలో హీరోయిన్ పక్కన ఆకట్టుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్‌గా నెగిటివ్ రోల్‌లో అద్భుతంగా నటించింది. బిగ్‌బాస్ షో మరింత ఫేమ్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ ముద్దుగుమ్మ తనకెదురైన అనుభవాలను పంచుకుంది. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయట పెట్టింది. ఓ సారి సినిమా ఛాన్స్ అని కాల్ చేసి అడిగారని తెలిపింది. 7 ఆర్ట్స్‌లో చేసే సమయంలోనే సినిమా ఛాన్స్ ఉందని ఫోన్ చేసి చెప్పారని గుర్తు చేసుకుంది. అయితే ఫామ్ హౌస్‌కి రావాలిని పిలిచారని తెలిపింది. మొదట సరే అన్నా.. కానీ నేను వెళ్లలేదు.. మళ్లీ రెండు రోజుల తర్వాత కాల్ చేసి అడిగారని పేర్కొంది. ఇక్కడికి వస్తే మీకు రూ.25 లక్షలు ఇస్తారని చెబితే నేను సున్నితంగా తిరస్కరించానని సీత వెల్లడించింది. కొంతమంది ఇలా నంబర్ దొరికితే చాలు కాల్ చేస్తుంటారని కిర్రాక్ సీత తెలిపింది. కేవలం టైమ్‌పాస్‌కు కూడా ఇలా కాల్స్ చేస్తారని వివరించింది. ఎలా ఉంటది అని నేను అడుగుతా.. ఇండస్ట్రీ గురించి మీకు తెలుసు కదా?? అని అంటారని పేర్కొంది. అప్పుడు నేను వెంటనే ఇలా అడగడానికి మీకు సిగ్గుందా? అని వెంటనే ఇచ్చిపడేస్తానని సీత వెల్లడించింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# ఎర్రమందారంగా డస్కీ బ్యూటీ డింపుల్

ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శర్వానంద్.. త్వరలో ‘భోగి’తో రాబోతున్నాడు. విలేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నారు. సంపత్ నంది దర్శకుడు. ఆగస్టు 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రం నుంచి ఇప్పుడు డింపుల్ హయాతి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇప్పటికే హీరోహీరోయిన్లు అయిన శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ లుక్స్ రిలీజ్ చేశారు. తాజాగా మందారం అనే పాత్రలో డింపుల్ హయాతి లుక్ రిలీజ్ చేశారు. ఇందులో ఎర్రచీరలో డిఫరెంట్‌గా కనిపించింది. ఈ ఏడాది సంక్రాంతికి ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’లో ఓ హీరోయిన్‌గా చేసినప్పటికీ హిట్ అయితే దక్కలేదు. కెరీర్ ప్రారంభం నుంచి హీరోయిన్‌గా పలు సినిమాలు చేస్తున్న డింపుల్ హయాతికి సరైన సక్సెస్ రావట్లేదు. మరి ‘భోగి’లో మందారం పాత్ర అయినా దాన్ని తీసుకొస్తుందేమో చూడాలి?

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,